ప్రజాశక్తి

గురువారం 13 జులై 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

రకరకాల పేర్లతో అదానీ మోసాలు

• స్థానికేతరులకు ఎర్రతివాచీ

దీక్షలో కూర్చున్న కార్మికులు (ఫైల్)

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఒకే యాజమాన్యం కింద ఉన్న గంగవరం పోర్టు లిమిటెడ్ (జిపిఎల్)ను అదానీ చేతిలోకి 3ఏళ్ల క్రితం వచ్చాక జిపిఎల్, జిపిఎస్ఎల్, జిపిసి, ఎజిపిపిఎల్ వంటి పేర్లతో కార్మికులను పోర్టులో చేర్పించుకుంటూ వేతనాల విషయంలో ఘోరంగా శ్రమదోపిడీకి అదానీ యాజమాన్యం పాల్పడుతోంది. ఏ కార్మిక చట్టాలను అమలు చేయకుండా, లేబర్ అధికారులను దగ్గరకు రానియ్యకుండా అదానీ ఢిల్లీ నుంచి గల్లీ దాకా మేనేజ్ చేస్తున్నాడు. బెర్త్ ఆపరేటర్స్‌తో పాటు యాడ్ ఆపరేటర్స్ సమానంగా పనిచేస్తున్నప్పటికీ యాడ్ ఆపరేటర్స్ వేతనాలను అతితక్కువగా నిర్ణయించి చెల్లిస్తున్నారు. మెకానికల్, ఎలక్ట్రికల్ రైల్వే, ఎన్ఎంఆర్ వంటి వివిధ డిపార్టుమెంట్లలో కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు వర్తింపజేయకుండా ఉండేందుకు తక్కువ రోజులు ఎక్కువ పనిచెబుతూ వారి శ్రమను దోచుకుంటోంది అదానీ పోర్టు. వందల సంఖ్యలో ఈ విభాగాల్లో కార్మికులు విధుల్లో ఉంటున్నారు.

స్థానికేతరులకు ఎర్రతివాచీ...

అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం తాజాగా ఒక కంటైనర్ టర్మినల్‌ను నిర్మిస్తోంది. 2023లో దీన్ని ప్రారంభింపజేయనుంది. ఏపిలోని మారుమూల ప్రాంతాలు సహా చుట్టుపక్కల రాష్ట్రాల కంటైనర్ వ్యాపారం అంతటినీ ఈ టర్మినల్ లాగేసే యత్నాల్లో ఉంది. వైజాగ్ పోర్టులో 20 బెర్తులకు ఇప్పటికే 11 బెర్తులు పిపిపిలోకి వెళ్లిపోయాయి. ప్రభుత్వ వైజాగ్ పోర్టును మింగేసేలాగ అదానీ పావులు కదుపుతున్నాడు. అన్నింటికంటే ముఖ్యంగా స్థానికులను ఎలాగోలా బయటకు నెట్టేసే ప్రయత్నాలు అదానీ తీవ్రం చేస్తూ కార్మిక చట్టాలు, కనీస వేతనాలు లేకుండా చేస్తున్నాడన్నది స్పష్టంగా అర్థమవుతోంది.

అదానీకి ఎలా దఖలు పడింది?

గంగవరం పోర్టు లిమిటెడ్ (జిపిఎల్) పేర డివిఎస్ రాజు కన్సార్టియం ఆధ్వర్యాన ఉండేది. ఇందులో డివిఎస్ రాజుకు 58.1శాతం, విండీలేక్ సైడ్ ఇన్వెస్ట్‌మెంట్‌కు 31.15శాతం, రాష్ట్ర ప్రభుత్వానికి 10.04శాతం వాటాలున్నాయి. డివిఎస్ రాజు, విండీ లేక్ సైడ్ వాటాలను అదానీ పోర్ట్స్ స్పెషల్ ఎకనమిక్ జోన్ లిమిటెడ్ (ఎపిసెజ్) కొనుగోలు చేసింది. డివిఎస్ రాజు వాటాను రూ.3604కోట్లకు, విండీ లేక్ సైడ్ వాటాను రూ.1954కోట్లకు అదానీ గ్రూప్ కొనేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2021లో తన 10శాతం వాటాను అదానీకి వదిలేసింది.

గంగవరంలో పోర్టు నిర్మాణంతో తమ బతుకుల్లో మార్పు వస్తుందని గంగవరం, దిబ్బపాలెం గ్రామాలకు చెందిన వేల సంఖ్యలో మత్స్యకారులు ఆశించి భంగపడ్డారు. వందల ఎకరాలప్పగించిన మత్స్యకారుల్లో కేవలం 300 మందికి మాత్రమే జిపిఎస్‌లో ఉపాధి లభించింది. 771 మందికి ఉద్యోగాలివ్వాలని అప్పట్లోనే హైకోర్టు వెల్లడించింది. కానీ పోర్టు యాజమాన్యం అమలు చేయలేదు. సిఐటియు ఇతర సంఘాల మద్దతుతో కార్మికులు, భూములిచ్చిన రైతులు, మత్స్యకారులు తాజాగా పోరాటంలోకి దిగారు.

యుపిఎస్‌సి పరీక్షలకు ఏర్పాట్లు

జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : యుపిఎస్‌సి నిర్వహించనున్న కంబైన్డ్ మెడికల్ పరీక్షకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాసమూర్తి అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులుతో బుధవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంబైన్డ్ మెడికల్ పరీక్ష ఈ నెల 16వ తేదీ ఉదయం 9.30 నుంచి 11.30గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. జిల్లా నుంచి 892 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అంతటా 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకొనేలా ఆర్టీసీ బస్సులు ఏర్పాటుచేయాలని, ఆరోగ్య సిబ్బందిని ఉంచాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్, జివిఎంసి, విద్యుత్, పోస్టల్, ఆర్టీసీ, మెడికల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నలుగురు ఇన్‌స్పెక్టర్లు బదిలీ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నలుగురు ఇన్‌స్పెక్టర్లు బదిలీ, ముగ్గురు ఇన్‌స్పెక్టర్లను విఆర్‌కు సరెండర్ చేస్తూ విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ సిఎం త్రివిక్రమ్ వర్మ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో నార్త్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.సాయిని కంచరపాలెం లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌కు , నార్త్ సబ్ డివిజన్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న డి.రమేష్‌ను భీమిలి లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌కు, వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కె.దుర్గాప్రసాద్‌ను సిటీ స్పెషల్ బ్రాంచ్-2కు, డిసిపి లా అండ్ ఆర్డర్-2 పరిధిలోని సిటీ విఆర్‌లో పనిచేస్తున్న జిడి.బాబును మల్కాపురం లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. కంచరపాలెం, పెందుర్తి, భీమిలి లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న ఎస్.విజయ్‌కుమార్, జి అప్పారావు, ఎల్ లక్ష్మణ్ మూర్తి లను సిటీ విఆర్ కు సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

స్థాయీ సంఘం ఎన్నికల బరిలో 20 మంది : కమిషనర్

▶ వార్త 8లో..

విశాఖ -బనారస్ మధ్య ప్రత్యేక రైలు సేవల పొడిగింపు

▶ వార్త 8లో..

రైల్వే ఆసుపత్రిలో అధునాతన ఆపరేషన్ థియేటర్ ప్రారంభం

▶ వార్త 8లో..

ఆదివాసీ ప్రాంతాల్లో తాగునీటి కొరతపై ఫిర్యాదు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : సీలేరు, శబరి నదుల నుంచి నీటిని గోదావరిలోకి తరలించడం వల్ల ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో తీవ్ర తాగు నీటి కొరత ఏర్పడుతోందని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు యుపిఎస్‌సి మాజీ చైర్మన్, మాజీ వీసీ ప్రొఫెసర్ కెఎస్.చలం తెలిపారు. ఇక్కడి నీటిని వినియోగించుకుని, గిరిజన ప్రాంతాలను పట్టించుకోకుండా గోదావరి ద్వారా తమ వనరులను కృష్ణాతో కలుపుతోందని కమిషన్‌కు వివరించినట్లు పేర్కొన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి నీటిని తరలిస్తున్నారని, ఉపనదుల నీటిపై గిరిజనులు చట్టబద్ధంగా హక్కులను కలిగి ఉన్నారని వివరించారు. దీంతో కమిషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ కార్యదర్శికి నోటీసు జారీ చేసిందని కెఎస్.చలం తెలిపారు. దీనిపై నివేదిక ఇవ్వాలని నోటీసులో విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌కు సూచించిందని పేర్కొన్నారు. ఎడమ కాలువ పక్కన నివసించే గిరిజనుల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. 4 వారాల్లోగా తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిందని తెలిపారు. తీవ్రమైన మానవ హక్కుల సమస్యపై ఎన్‌హెచ్‌ఆర్‌సి తీసుకున్న చొరవను ప్రొఫెసర్ కెఎస్.చలం అభినందించారు.

పెంచిన రోడ్డు ట్యాక్స్ రద్దు చేయాలి

ర్యాలీ చేస్తున్న మోటార్ ట్రాన్స్ పోర్టు కార్మికులు

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ

మ్యాక్సీ క్యాబ్‌కు పెంచిన రోడ్డు ట్యాక్స్, గ్రీన్ ట్యాక్స్, ఇన్సూరెన్స్, ఈ చలానా రద్దు చేయాలని కోరుతూ బుధవారం విశాఖ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన మద్దిలపాలెంలోని ఎయు ఇంజినీరింగ్ కాలేజీ నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ ప్రారంభించారు. అనంతరం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. డిఆర్ఓ శ్రీనివాసమూర్తికి వినతిపత్రం సమర్పించారు.

మోటారు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.అప్పలరాజు అధ్యక్షతన సాగిన ధర్నాలో యూనియన్ గౌరవాధ్యక్షులు బి.జగన్ మట్లాడుతూ, రవాణా రంగం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.3 లక్షల కోట్లను వివిధ పన్నుల రూపంలో కడుతున్నారన్నారు. ఈ పన్నుల్లో కనీసం 5 శాతం ఖర్చు పెడితే డ్రైవర్లలందరికీ పిఎఫ్, ఇఎస్ఐతో కూడిన వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయవచ్చని చెప్పారు. ప్రభుత్వాలు ఆదాయాన్ని పెంచుకోవడానికి రవాణా రంగంపై ఫెనాలిటీలు, పన్నులు, ఈ చలానాలు వేయడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి తమ మీద వేస్తున్న పన్నులు రద్దు చేయకుంటే వచ్చే ఎన్నికల్లో ఓడించడానికి డ్రైవర్లు అందరూ బటన్ నొక్కుతారని స్పష్టంచేశారు.

ఉన్నత చదువులు చదువుకున్నా ఉద్యోగాలు లేక రూ.లక్షలు ఫైనాన్స్ తీసుకొని, టాటా మ్యాజిక్‌లు కొనుక్కొని స్వయం ఉపాధి పొందుతున్నారని తెలిపారు. రోజురోజుకూ పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. దానికి తోడు టాటా మ్యాజిక్‌లకు విపరీతమైన రోడ్డు, గ్రీన్

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

పెంచిన రోడ్డు ట్యాక్స్ రద్దు చేయాలి

ట్యాక్స్‌లు, ఇన్స్యూరెన్స్‌లు ప్రీమియం పెంచారని ఆవేదన వ్యక్తంచేశారు. కరోనా సమయంలో ఫొటోలు తీసి ప్రతి బండికి ఈ చలానా పేరుతో రూ. 20 వేలు తప్పుడు చలానాలు కట్టమని వేధిస్తున్నారన్నారు. రోడ్డుపై బండిని తిరగనీయకుండా అపేస్తున్నారని తెలిపారు.

రోడ్డు ట్యాక్స్ రూ.6040

రోడ్డు ట్యాక్స్ రూ.4,570 ఉంటే ఇప్పుడు రూ.6040 పెంచారన్నారు. గతంలో గ్రీన్ టాక్స్ రూ.2 వేలు ఉంటే, ఒక్కసారిగా రూ.6 వేలకు పెంచారన్నారు. లేబర్ టాక్స్ రూ.1500 వేస్తున్నారని తెలిపారు. గతంలో ఉన్న ఇన్స్యూరెన్స్ రూ. 12 వందలు నుంచి రూ.30 వేల వరకు పెంచడం దుర్మార్గం అన్నారు. కోవిడ్ టైంలో వేసిన ఈ చలానాలు రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ ర్యాలీ, ధర్నాలో ఆటో యూనియన్ అధ్యక్షులు పి.రాజ్‌కుమార్, వివిధ స్టాండ్ నాయకులు సురేష్, సత్యనారాయణ రెడ్డి, రాంబాబు, శ్రీనివాస్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

గీతం విద్యార్థులకు ఏపీ ఇన్నోవేషన్ అవార్డులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నంలోని గీతం విశ్వవిద్యాలయానికి చెందిన కె.ఉషశ్రీ దేవి, పి.సుష్మ దేవి, (గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్), ఎం రాహుల్ (గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) బృందం విశ్వవిద్యాలయం వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ (వీడీసీ) లో తమ ఆలోచనను అభివృద్ధి చేయడంతో ఎపి ఇన్నోవేషన్ అవార్డులు అందుకున్నారు. దృష్టి సమస్య ఉన్న బాలికలు, మహిళల కోసం ఋతుక్రమ పరిశుభ్రత సమస్యలను పరిష్కరించేందుకు సంచలనాత్మక ఆలోచన చేశారు. అందుకు గానూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మకమైన ఎపిఎస్ సిహెచ్ఇ ఆవిష్కరణ బహుమతిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ద్వారా మంగళవారం అందుకున్నారు.

గీతం విద్యార్థుల విజయం గురించి డీన్ బాలకుమార్ జిమార్థి మాట్లాడుతూ, తమ విద్యార్థుల బృందం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి గుర్తింపును, నగదు బహుమతిని పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విడిసి శిక్షకులు గాయత్రి, చంద్రికలకు శుభాకాంక్షలు తెలిపారు.

జగన్నాథ స్వామి ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : టౌన్ కొత్త రోడ్‌లో ఉన్న జగన్నాథ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణం స్వీకారోత్సవం బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టి.రాజగోపాల్‌రెడ్డి ధర్మ కర్తల మండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ధర్మ కర్తల మండలి సభ్యులుగా మారోజు శ్రీనివాస్, కొండా జ్యోతి,కంచర్ల రవి, కంటుముచ్చు సాగర్, కంచుబోయిన ఉదయ బస్వంతి, ధనాల రామ్ బాబు, సూరిని రాము, శీల శివప్రసాద్, వాకాడ రాధ, ఎక్స్- అఫిషియో సభ్యునిగా ఆలయ ప్రధాన అర్చకులు పి.జగన్నాథ ఆచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ధర్మకర్తల మండలి చైర్మన్‌గా మారోజు శ్రీనివాస్‌ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారందరినీ ఎమ్మెల్యే గణేష్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి 36వ వార్డు ప్రెసిడెంట్ మాసిపోగు రాజు, 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, 30వ వార్డు కార్పొరేటర్ అప్పలరత్నం, కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

కాలు కోల్పోయిన కళాకారునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : ఎవిఎన్ కళాశాల సమీపంలోని కోడిపందాల వీధికి చెందిన ఈటీవి ఢీ ప్రోగ్రాం డ్యాన్సర్ బడే ఎల్లాజీ (16) గత నెల లారీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కుడి కాలు దిగువ భాగాన్ని పూర్తిగా తొలగించడంతో వృత్తికి దూరమైన సంగతి తెలుసుకొని బుధవారం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ బాలుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఫిషింగ్ బోటు కళాసీగా పనిచేస్తున్న బడే ఎర్రయ్య కుమారుడైన ఎల్లాజీకి రూ.30 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎల్లాజీ అభ్యర్థన మేరకు అక్కడి నుంచే సిఎంఒ కార్యాలయానికి ఫోన్ చేసి అధికారులతో మాట్లాడి, ఎల్లాజీ పూర్వం వలే డాన్స్ చేసేందుకు వీలుగా కాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తోడ్పాటు అందివ్వాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం, 31వ వార్డు కార్పొరేటర్ బిపిన్ కుమార్ జైన్, శ్రీ కనకమాలక్ష్మి దేవస్థానం చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం భూమి స్వాధీనం

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, గుడిలోవ గ్రామంలో ఉన్న శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం హక్తు భుక్తంలో ఉన్న కుసిలివాడ సర్వే నెంబరు 275/1,2,3 లలోని 7 ఎకరాల 76 సెంట్లు మెట్టు భూమిని ఒఎ ఆర్డర్ నెంబరు 211/2019 ప్రకారం బుధవారం జిల్లా ఎండోమెంట్ శాఖ స్వాధీనం చేసుకున్నట్లు దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఎస్.నానాజీబాబు మీడియాకు తెలిపారు. ఎండోమెంట్ శాఖ అధికారి కె.శిరీష, దేవస్థానం చైర్మెన్ కోరాడ గిరిరాజు, రెవెన్యూ, పోలీసు, దేవాలయ సిబ్బంది సహకారంతో సదరు భూమిని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. ఆ భూమిని ఈనెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం వేయనున్నట్లు తెలిపారు.

డాల్ఫిన్ డయోగ్నసిస్ సేవలు అభినందనీయం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : ఆరోగ్యసమస్యలను పట్టించుకోకుండా జర్నలిస్టులు వార్తలను వెలుగులోకి తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తారని, వారికి ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించిన డాల్ఫిన్ డయోగ్నసిస్ సంస్థ అధినేత డాక్టర్ వి.సురేష్, డాక్టర్ లక్ష్మీప్రసన్న అభినందనీయులని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. నిరంతరం వార్తలను ప్రజలకు చేరవేసే కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు తీవ్రమైన ఒత్తిడితో పాటు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని, వారికి జిల్లా యంత్రాంగం కోరిక మేరకు డాల్ఫిన్ డయోగ్నసిస్ సంస్థ ఉచితంగా వైద్య పరీక్షలు చేసేందుకు అంగీకరించిందన్నారు. ఇందులో భాగంగా గత నెల 10న రాష్ట్ర మంత్రి విడదల రజిని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. జిల్లాలో గల జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. డాల్ఫిన్ డయోగ్నసిస్ అధినేత డాక్టర్ వి.సురేష్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున ప్రోత్సహంతో తమ కార్యాలయంలో అక్రిడిటేషన్ కలిగిన 150 మంది జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. ఈ హెల్త్ చెకప్ క్యాంపునందు బ్లడ్ కౌంటు(సిబిసి), థైరాయిడ్ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్, డయాబెటిక్ టెస్టింగ్, లిఫిడ్ ప్రొఫైల్, యూరిన్ ఎనాలసిస్, రెనాల్ ప్రొఫైల్, ఇసిజి, చెస్ట్ ఎక్సరే, అల్ట్రాసౌండ్ స్కానింగ్ తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించి సంబంధిత రిపోర్టులను జర్నలిస్టులకు అందజేసినట్లు తెలిపారు.

జాతీయ సైన్సు సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆంధ్రవిశ్వ విద్యాలయం అణు భౌతిక శాస్త్ర విభాగం, నేషనల్ అసోసియేషన్ ఫర్ అప్లికేషన్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ ఇన్ ఇండస్ట్రీ (ఎన్ఎఆర్అర్ఎస్ఐ-ముంబాయి) సంయుక్తంగా నిర్వహించే రెండు రోజుల జాతీయ సదస్సు పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డితో కలిసి విశాఖ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ ఆవిష్కరించారు. సెప్టెంబర్ 28, 29 తేదీలలో 'రీసెంట్ ట్రెండ్స్ ఆన్ అప్లికేషన్స్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ టెక్నాలజీస్' సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, సదస్సు కన్వీనర్ ఆచార్య ఎడిపి.రావు, డాక్టర్ పివి.లక్ష్మీనారాయణ, డాక్టర్ పి.మధుసూధనరావు, డాక్టర్ ఎస్.అప్పన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

టయోటా కిర్లోస్కర్ మాన్సూన్ క్యాంపెయిన్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : వినియోగదారుల భద్రతకు - అమిత ప్రాధాన్యత ఇవ్వడం, వారికి ఇబ్బంది లేని ప్రయాణాన్ని నిర్ధారించడంలో భాగంగా విస్తృత శ్రేణి ప్రత్యేక ప్రయోజనాలను అందించడానికి '2023 మాన్సూన్ ప్రచారాన్ని' టొయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రకటించింది. ఈ వర్షాకాలంలో 20 - పాయింట్ల సమగ్ర వాహన ఆరోగ్య తనిఖీ నుంచి ఇంటి వద్దనే సేవలు అందించటం జులై నెల మొత్తం దక్షిణాది రాష్ట్రాలలో అందుబాటులో ఉందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ అంతటా ఉన్న టయోటా సర్వీస్ సెంటర్లలో వర్తించే ఈ కార్యక్రమంలో అద్భుతమైన ప్యాకేజీలు, ఆఫర్లను అందిస్తుందన్నారు. టొయోటా కిర్లోస్కర్ మోటర్ సౌత్ రీజియన్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ తకాషి టకామియా మాట్లాడుతూ, "దేశంలో వర్షాకాలం ప్రారంభం కావడంతో, కఠినమైన రహదారి పరిస్థితులు అనూహ్య వాతావరణంలో ప్రయాణించే రోజువారీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు.

ప్రజా ఉద్యమంగా విశాఖ ఉక్కు పోరాటం

ప్రజాశక్తి-ఉక్కునగరం : రాష్ట్రంలోని రైతు, ప్రజా, యువజన సంఘాలను కలుసుకొని ప్రతి జిల్లాలోనూ సమావేశాలు నిర్వహించి వారిని భాగస్వామ్యం చేసి స్టీల్‌ప్లాంట్ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చడానికి తగు చర్యలు తీసుకుంటున్నామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, శ్రీనివాసరావు చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 881వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో స్టీల్‌ప్లాంట్ ఎల్ఎంఎం, ఎస్‌బిఎం విభాగాల కార్మికులు కూర్చున్నారు. ఈ దీక్షలనుద్దేశించి వారు మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్‌లోని ప్రతి విభాగంలో పోరాట కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విభాగాల పోరాట కమిటీ నాయకులకు బాధ్యతలు అప్పగించడం ద్వారా దీక్షా శిబిరంలో కార్మికుల సంఖ్యను పెంచవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను సిద్ధం చేసి, ప్రజా ఉద్యమాలను నిర్మించనున్నట్లు తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

బుద్ధవరపు సేవలు చిరస్మరణీయం : మేయర్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : బుద్ధవరపు నారాయణమూర్తి పంతులు విశాఖపట్నం నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశారనిమేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో బుద్ధవరపు నారాయణమూర్తి పంతులు 5వ తరం వారసులు బుధవారం మేయర్‌ను ఆమె చాంబర్‌లో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 1901లో విశాఖపట్నం మున్సిపాలిటీకి బుద్ధవరపు నారాయణమూర్తి పంతులు చైర్మన్‌గా పని చేశారని, ఆయన కాలంలో విశాఖ నగరం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. బుద్ధవరపు నారాయణమూర్తి పంతులు ఐదోతరం వారసులు మాట్లాడుతూ, పంతులుగారు జ్ఞాపకార్థం ఆయన ఫొటో జివిఎంసి కౌన్సిల్ హాల్లో పెట్టినందుకు మేయర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

ఇఎన్ఎస్ చీఫ్‌ను కలిసిన తూర్పు ఎయిర్ కమాండ్ చీఫ్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఈస్ట్రన్ ఎయిర్ కమాండ్ ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ ఎయిర్ మార్షల్ ఎస్పి ధర్కర్ బుధవారం తూర్పు నావికాదళాన్ని సందర్శించిన సందర్భంగా ఈస్టర్న్ నేవల్ కమాండ్ వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్‌గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. కమాండర్లు-ఇన్-చీఫ్ వారి బాధ్యతలు, భద్రతా సవాళ్లతో పాటు పరస్పర మద్దతు, ఇండియన్ నేవీ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆస్తులకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.

IN THE HON'BLE COURT OF THE IInd ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S. 890 / 22

Between:
S.Ravindra . . . . Plaintiff
And:
R.Narasimha Murthy . . . Defendant

NOTICE

Defendant:
Rani Narasimha Murthy,
S/o. Chinna, D.No. 6-12-70/2,
Dobi Street, Chinawaltair
Visakhapatnam.

పై నెంబరు దావాను యిందలి దావా ఆస్థి నుండి ప్రతివాదిని ఖాళీ చేయించమని సదరు దావాను దాఖలు చెయ్యగా సదరు దావా నందు యిందలి ప్రతివాదికి ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకోకుండా తప్పించుకుంటున్నందున యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం తే: 25-08-2023దీకి వాయిదా అయివున్నది. కావున **తే:25-8-2023దీన ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు కేసు మీ పరోక్ష మందు తీర్మాణించడమగును.

(By Court Order)
G.T.V.MALLESWARA RAO
Advocate,
20-1-91/B, 2nd Floor,
Near Durgalamma Temple, Poorna Market Road, Visakhapatnam-1
Cell : 9440110819

IN THE HONBLE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.1218/2021

Between:
Bank of Baroda, Dwarakanagar Branch, Visakhapatnam,
Rep. by its Manager ...Plaintiff
And:
M/s Kinnera Inn & 2 others ...Defendants

SUMMONS

To,
D-1: M/s Kinnera Inn,
a partnership firm, rep by its partners **Smt Moturu Baby Kumari** and **Moturu Pandurangarao**
D.No.1-74-29/2/3/4, M.V.P.Colony, Plot no.24, MIG-1, Sector-III, Visakhapatnam.
D-2: Smt Moturu Baby Kumari,
W/o. Moturu Panduranga Rao,
R/at D.No.49-36-16/1, NGGO Colony, Opposite to Primary School, Akkayyapalem, Visakhapatnam.
D-3: Sri Moturu Yugandar,
S/o Panduranga Rao,
R/at D.No.49-36-16/1, NGGO Colony, Opposite to Primary School, Akkayyapalem, Visakhapatnam.

Whereas above named plaintiff has instituted the above suit against all of you for recovery of amount and other reliefs. You are hereby summoned to appear in the above-mentioned Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit on **26-07-2023 at 10.30 a.m** in the forenoon to answer the claim. Take notice in default of your appearance on that day and hour before mentioned the suit will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
C. JANARDANA RAO
Advocate, Visakhapatnam,
Cell: 9440387440.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
E.P. 266/2018 in A.C. 175/2015

Between:
M/s. Shriram City Union Finance Limited, 1 Town Branch, Visakhapatnam ...D.Hr
And:
Smt. Relangi Vara Lakshmi & others ...J.Drs

NOTICE UNDER ORDER 21 RULE 54 OF CPC

To, **J.Dr No.1:**
Smt. Relangi Vara Lakshmi,
W/o. R. Narasinga Rao,
R/at D.No.14-34-9/2,
Kolluru Mansions, Maharanipeta,
Visakhapatnam-530002.

Take notice that the above named D.Hr Company has instituted the above E.P against you for a sum of **Rs.11,16,831/-** with interest and costs. You are hereby summoned to appear in the above Court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the above E.P. on **04-08-2023** at **10:30 A.M.** In default of your appearance on that day the E.P will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
KODURI SRINIVASA RAO,
Advocate
S-2, Bharat Apartments,
Seethammadhara,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
E.P. 323/2019 in A.A. 172/2016

Between:
M/s. Shriram City Union Finance Limited,
Maharanipeta Branch,
Visakhapatnam ...D.Hr
And:
M. Lokeswari & others ...J.Drs

NOTICE UNDER ORDER 21 RULE 48 OF CPC

To, **J.Dr No.3:**
Sri Yaragapu Venkata Rao,
S/o. Ramudu,
R/at D.No.58-30-4/10,
Saketh Puram, NAD Colony,
Visakhapatnam.

Take notice that the above named D.Hr Company has instituted the above E.P against you for a sum of **Rs.1,96,269/-** with interest and costs. You are hereby summoned to appear in the above Court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the above E.P. on **04-08-2023** at **10:30 A.M.** In default of your appearance on that day the E.P will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
ADAPA VENKATESWARA RAO,
Advocate
#44-45-35, Narendra Nagar,
Visakhapatnam.

రోడ్లు, కూడళ్ల విస్తరణకు ప్రతిపాదనలు

ఐదో జోన్ పర్యటనలో జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ

ప్రజాశక్తి- సీతమ్మధార :నగరంలోని రోడ్లు, జంక్షన్ల విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఐదవ జోన్ పరిధిలో డిఆర్ఎం కార్యాలయం నుండి దొండపర్తి, అక్కయ్యపాలెం నేషనల్ హైవే వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టే ప్రాంతాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రైల్వే కార్యాలయం నుండి అక్కయ్యపాలెం మీదుగా నేషనల్ హైవే వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల్లోనూ, జగ్గారావు బ్రిడ్జి, వద్ద పారిశుధ్యం నిర్వహణ సరిగా లేదని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి రహదారులు శుభ్రపరచాలని, దుకాణాలు ముందున్న చెత్తను దుకాణదారులే తొలగించేలా చర్యలు చేపట్టాలని, ప్రతి దుకాణం ముందు చెత్తబుట్టలు ఉండేలా చూడాలని

సిబ్బందికి సూచనలు చేస్తున్న జివిఎంసి కమిషనర్

ఆదేశించారు. కొద్దిపాటి వర్షానికి కాలువలోని వ్యర్థాలు రోడ్డుపైకి రాకుండా కాలువలను శుభ్రం చేయాలని ఆదేశించారు. అనంతరం గవర్నర్ బంగ్లా నుండి నౌరోజీ రోడ్డు వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలను తయారు చేయాలని సూచించారు. పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్లు ఆర్‌విజి.కృష్ణ, శివ ప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, ఏసిపిలు రఘునాథ, వినయ ప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీరు రమణ మూర్తి, పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు సంఘీభావ ర్యాలీ

ప్రజాశక్తి -గాజువాక : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువగళం పాదయాత్ర రెండువేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, మిగతా యాత్ర కూడా దిగ్విజయంగా పూర్తి కావాలని ఆకాంక్షిస్తూ 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి ఆధ్వర్యంలో వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి, గోకాడ ముత్యాలు, పెద్దాడ సోము నాయుడు, ఎం. శ్రీనివాసరావు, వార్డు అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, ప్రచార కార్యదర్శి బస అప్పల రెడ్డి, నంబారు పైడయ్య, ములకలపల్లి పెంటయ్య, సోము నాయుడు, వెంకట రావు, అనిల్, మురళి పాల్గొన్నారు.

మహిళా సాధికారితతోనే గుర్తింపు

ప్రజాశక్తి -ములగాడ : మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని, తద్వారా సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఐఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో ఫస్టియర్ డిగ్రీ విద్యార్థినులకు మహిళా సాధికారతపై ప్రత్యేక తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళలు ఉన్నత విద్యావంతులై నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవాలని కోరారు. కళాశాల అధ్యాపకురాలు వై.ప్రేమలత మాట్లాడుతూ, మహిళా సాధికారతకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరిగినప్పుడే సమాజంలో తగిన గుర్తింపు పొందగలరన్నారు. కళాశాల ప్రతినిధి సిస్టర్ జానీస్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో లెక్చరర్లు ఎ.ఆదిలక్ష్మి, అంజలీదేవి, డి.జయశ్రీ, ఎ.సంధ్యారాణి పాల్గొన్నారు. సమాజంలో మహిళల పాత్రపై అభిప్రాయాలను పంచుకున్నారు.

బ్రహ్మాస్త్రతో చీడపీడల నివారణ

ప్రజాశక్తి -ఆనందపురం: తర్లువాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా చీడపురుగుల నివారణకుబ్రహ్మాస్త్రం తయారీపై శిక్షణనిచ్చారు. 10 లీటర్ల ఆవు మూత్రంలో 5 రకాల ఆకులను వేసి, 3 లేదా 4 పొంగులు వచ్చేంత వరకు మరిగించి, తర్వాత 48 గంటలు చల్లార్చి, ఒక పలుచని గుడ్డతో వడగట్టుకొని తయారైన బ్రహ్మాస్త్ర ద్రావణాన్ని రెండున్నర లీటర్లు వంద లీటర్ల నీటిలో కలిపి ఎకరా పైర్లపై పిచికారీ చేస్తే పలురకాల చీడపురుగులు నివారించవచ్చని జిల్లా అధికారి మోహనరావు సూచించారు.

పెందుర్తి : బీజామృతంతో విత్తన శుద్ధి తెగులు నియంత్రించవచ్చునని ఎన్ఎఫ్ఎంటి పద్మ అన్నారు. బుధవారం కరకవానిపాలెంలో బీజామృతంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తన శుద్ధి చేయడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి, చీడపీడలు, తెగుళ్లను నివారించవచ్చన్నారు. తక్కువ పెట్టుబడితో రైతులు సులభంగా విత్తనాలను శుద్ధి చేసుకోవచ్చన్నారు. బీజామృతం తయారీని ప్రయోగాత్మకంగా వివరించారు.

హైమాస్ట్ దీపాలు ప్రారంభం

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 85వ వార్డు పరిధి ఫార్మాసిటీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద హైమాస్ట్ లైట్లును గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు.వార్డు పరిధిలో ముఖ్యమైన కూడళ్ళ, దేవాలయం, కమ్యూనిటీ హాల్ వంటి ప్రదేశాలలో త్వరితగతిన వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. రెండు నెల్లల్లో నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో విద్యుత్ దీపాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ ఇల్లపు వరలక్ష్మి మాట్లాడుతూ వార్డుపరిధిలో విద్యుత్ దీపాల సమస్య పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపిజువాక నియోజకవర్గం ఇన్‌ఛార్జి తిప్పల దేవన్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యలమంచిలి అప్పారావు నాయకులు బోర సోమునాయుడు , గొల్లవిల్లి పైడిరాజు, శంకర్, వాసు, అప్పలరాజు పాల్గొన్నారు..

తాగునీటి సరఫరా విభాగం ఎఇగా సురేష్

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి, ఒకటో జోన్ తాగునీటి సరఫరా విభాగం ఎఇగా జి సురేష్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు పబ్లిక్ వర్క్స్ విభాగంతో పాటు ఇదే విభాగం అదనపు బాధ్యతలను సుమన్ నిర్వహించేవారు. జివిఎంసి ఉద్యాన విభాగం ఎఇగా సురేష్ పనిచేసేవారు

చంద్రంపాలెం పాఠశాల మైదాన సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి- పిఎం పాలెం : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మంది విద్యార్థులున్న చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదాన సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో నిధులు మంజూరయ్యాయి. వర్షం పడితే చెరువును తలపించేలా నీరు నిలిచిపోతున్న మైదాన సమస్యపై ఎమ్మెల్యే దృష్టికి తేగా, రూ.ఐదు లక్షలు మంజూరు చేసారు.

ఈ నిధులతో చేపట్టే పనులపై పరిశీలనకు బుధవారం నాడు-నేడు పనుల నిర్వహణ అధికారులు ఇఇ ఉప్పలపాటి సత్యనారాయణ ఎఇ పల్లా నాగ సత్యనారాయణ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చంద్రంపాలెం పాఠశాల క్రీడామైదానంలో నిలిచిపోతున్న నీటిని తొలగించేందుకు మైదానంలో చుట్టుపక్కల ఆరుఅడుగుల లోతులో ఆరు ఇంకుడు గుంతలను నిర్మించి, తద్వారా ఈ సమస్యను పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. హెచ్ఎం ఎం రాజబాబు, పోతిన ప్రసాద్, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మెన్ బుడుమూరు మీన, కోఆప్షన్ సభ్యులు పిళ్లా సూరిబాబు పాల్గొన్నారు.

'గడపగడపకు' 100 రోజుల సంబరాలు

ప్రజాశక్తి -కరాస: విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి 100 రోజులు పూర్తయిన సందర్భంగా మర్రిపాలెం వుడా లేఅవుట్‌లోనిపార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించిన తర్వాత సిఎం జగన్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. గడపగడపకు వెళ్లి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టానన్నారు. అర్హులకు పింఛన్లు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు కృషిచేశానన్నారు. సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పింఛన్లు పొందే అవకాశం లేని 50మందికి తన సొంత నిధులతో నెలనెలా పింఛన్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి పరిశీలకులు ఎస్ఎ రెహమాన్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, కార్పొరేటర్లు, వార్డు వైసిపి అధ్యక్షులు, ఇన్‌ఛార్జ్‌లు, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. బుధవారం 11వ వార్డు, గాంధీనగర్, శ్రీహరినగర్, కైలాస్‌నగర్ ప్రధాన రహదారి, వేణుగోపాలస్వామి గుడి ప్రాంతాల్లో రూ 45 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు, బిటీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్‌లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని భరోసానిచ్చారు. త్వరలో ఆరిలోవ ప్రాంత ప్రజలకు రైతుబజార్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో జివిఎంసి ఎఇ ఎం.వెంకటరావు, వైసిపి సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాసరావు, మోహన్‌రావు, వైసిపి బిసి విభాగం నాయకులు బోని శ్రీనివాసరావు, స్థానిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

రేకుల షెడ్ తొలగింపుపై ఫిర్యాదు

ప్రజాశక్తి -ఆనందపురం: ఆనందపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 276 /సి ఆనందపురం బాలిక వసతిగృహం పక్కన పశువుల పాక కోసం ఏర్పాటు చేసిన రేకుల షెడ్ తొలగించడం అన్యాయమని బాధితుడు కంచిబోయిన శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్, మానవ హక్కుల కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు

పాముల సంచారంతో బెంబేలు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డు అక్కయ్యపాలెం ఎన్‌జిఓస్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పాములు సంచారంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం ఎన్జీవోస్ కాలనీలోని శకుంతల ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ కారు పార్కింగ్ ఏరియాలో డస్ట్ బిన్ పక్కన పాము సంచరిస్తూ వాచ్‌మ్యాన్ కనబడింది .వెంటనే టిడిపి వార్డు ప్రెసిడెంట్ ముక్కా కిషోర్‌కుమార్‌కు సమాచారం ఇవ్వగా, స్నేక్ క్యాచర్ సాయి సాయంతో పామును పట్టుకోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

నేడు చేపలుప్పాడలో జగనన్న సురక్ష శిబిరం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగోవార్డు చేపలుప్పాడ సామాజిక భవనం వద్ద ఈనెల 13నఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జగనన్న సురక్ష శిబిరం నిర్వహించనున్నట్లు జెడ్‌సి బొడ్డేపల్లి రాము బుధ వారం ప్రకటనలో తెలిపారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి గాయాలు

ప్రజాశక్తి-నక్కపల్లి : మండలంలోని దేవవరం జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. అనందపురం మండలం వేములవలసకు చెందిన పట్నాల ప్రసాద్ తన తండ్రి నరసింగరావు, తల్లి విజయలక్ష్మికి అనారోగ్యంగా ఉండడంతో భద్రాచలం వద్ద ఆయుర్వేద వైద్యునికి చూపించడానికి గాను సోమవారం భార్య రమాదేవి, పిల్లలు సాయి భార్గవి, నిఖిల్‌తో కలిసి కారులో బయలుదేరి భద్రాచలం వెళ్లారు. తిరిగి వస్తుండగా బుధవారం ఉదయం డ్రైవర్ డి.దినేష్ నిద్రమత్తు కారణంగా దేవవరం వద్ద ఆగి ఉన్న వ్యాన్‌ను బలంగా ఢీకొట్టాడు. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు 108లో తుని ఏరియా ఆసుపత్రికి పంపించగా అక్కడ ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలించారు. డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శిరీష తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి -భీమునిపట్నం :స్థానిక బీచ్ రోడ్డు, తిమ్మాపురం బిఎంఆర్,హేచరీస్‌లో అసిస్టెంట్ టెక్నీషియన్ ఆర్థిక ఇబ్బందులు తాళలేక బుధవారం తాను ఉంటున్న గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ భరత్‌కుమార్‌రాజు కథనం ప్రకారం..తూర్పు గోదావరి జిల్లా, పత్తిపాడు మండలం, ధర్మవరం, జువ్వలవారి వీధికి చెందిన కొమ్మిరెడ్డి శేఖర్ (28)తిమ్మాపురంలోని బిఎంఆర్, హేచరీస్‌లో అసిస్టెంట్ టె క్నీషియన్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి 11 గంటల వరకూ సాగర్‌నగర్‌కు చెందిన తన మామ జువ్వల గంగారావుతో కలిసి విధులు నిర్వహించారు. బుధవారం డ్యూటీకి రావాల్సి ఉండగా, శేఖర్ ఉంటున్న గదికి అతని మామ గంగారావు వెళ్లి చూడగా, తలుపు లోపల గడియ పెట్టి ఉంది. తలుపుఎంతగా తట్టినా తీయ లేదు. కిటికీలోంచి చూడగా శేఖర్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. మృతుని మామ ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించాడు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువవ్వడమే శేఖర్ ఆత్మ హత్యకు కారణమని పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.ఎస్ఐ భరత్‌కుమార్ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ధర్నా

ప్రజాశక్తి- సీతమ్మధార :పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సీతమ్మధార జంక్షన్‌లో ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి యూనియన్ రాష్ట్ర వర్కింగ్‌కమిటీ సభ్యులు జి.వామనమూర్తి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసిన విద్యుత్తు సంస్కరణను అమలుచేస్తూ, ప్రజలపై ఆర్థిక భారాలు వేసే విద్యుత్తు ఛార్జీల పెంపు వంటి నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెరిగిన వంటగ్యాస్, పెట్రో ఉత్పత్తులు, నిత్యావసరాల ధరలను భరించేందుకు సరిపడా ఆదాయం లేక అర్ధాకలితో జీవిస్తున్న ప్రజలపై ఇలా ఛార్జీలు, పన్నుల భారం మోపడం దుర్మార్గమని, తక్షణమే దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే దశలవారీ ఆందోళన తప్పదని హెచ్చరించారు. ధర్నాలో సిపిఐ నేతలు రావికృష్ణ దేవుడు, నాయుడు, బి ఈశ్వరరావు, కె.రాము, కె.కోటి, డి.రమణ, గణేష్‌కుమార్ జి నారాయణరావు, ఎస్‌కె నాగూరి పాల్గొన్నారు.

స్థలం వివాదంలో పోలీసుల అత్యుత్సాహం

ప్రజాశక్తి - ఆరిలోవ : ఓ స్థలం వివాదానికి సంబంధించి రెండు పార్టీల మధ్య జరుగుతున్న గొడవలో ఒక పార్టీకి కొమ్ముకాస్తూ తమపై చెయ్యిచేసుకొని ఆరిలోవ సిఐ సోమశేఖర్ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. విలేకర్ల సమావేశంలో బాధితులు వెల్లడించిన వివరాలివి. 13వ వార్డు పర్ది దారపాలెం ప్రాంతంలో అల్లి అప్పారావు కుటుంబానికి చెందిన సుమారు 500 గజాల స్థలం ఉంది. స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి మొక్కలు సాగు చేసుకుంటున్నారు. వీటికి వంశపారంపర్యంగా పాస్ పుస్తకాలున్నాయి. ఈనెల 7న తోట చంద్రరావు, తోట రజని, అల్లూరి రాజ జగన్ మోహన్, విష్ణు మరి కొంతమంది తప్పుడు డాక్యుమెంట్లుతో వచ్చి, స్థలం చుట్టూ ఉన్న ఫెన్సింగ్‌ను తొలగించి, రక్షణగోడ నిర్మించి కబ్జాకు ప్రయత్నించారు. అల్లి అప్పారావు కుటుంబ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేసి రక్షణ గోడను తొలగించారు. దీనిపై ఆరిలోవ సిఐ సోమశేఖర్ తమను పిలిపించి గోడను ఎందుకు తొలగించారని అల్లి శంకరరావు, వరంపై చెయ్యి చేసుకున్నారని బాధితులు ఆవేదన చెందుతున్నారు.. దీనిపై డిసిపికు ఫిర్యాదు చేసామన్నారు.

స్టీల్‌ప్లాంట్ భద్రతా విభాగాధిపతికి

ఘనంగా పౌర సత్కారం

రాంప్రసాద్‌ను సత్కరిస్తున్న ఎడిసి ప్రతినిధులు

ప్రజాశక్తి- ఉక్కునగరం : అగనంపూడి సిడబ్ల్యూసిలో అగనంపూడి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ భద్రత విభాగాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన దువ్వాడ రామప్రసాద్‌ను స్థానికులు సన్మానించారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ వర్క్స్, ప్రాజెక్ట్స్, రోడ్ సేఫ్టీ, మైన్సు, సేఫ్టీ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు హెచ్‌ఒడి గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సత్కరించారు. అగనంపూడి సిడబ్ల్యూసి కార్యదర్శి ఎం.పైడిరాజు అధ్యక్షతన జరిగిన సన్మానసభలో ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. సన్మానగ్రహీత రాంప్రసాద్ మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా విధుల్లోచేరి, పలు విభాగాల్లో విధులు నిర్వర్తించి, ఇపుడు సేఫ్టీ హెడ్‌గా నియమించబడ్డానని, ప్లాంట్‌లోని అన్ని విభాగాలపై పూర్తి అవగాహన ఉన్న తాను రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెడతానని, ప్యాక్టరీ పురోభివృద్ధికి పాటుపడతానన్నారు. కార్యక్రమంలో వైసిపి నేత తమ్మిన చైతన్య, టిడిపి నేత అలమండ శ్రీనివాసరావు, జనసేన నేత మోటూరి వెంకటరమణ, ఉక్కు ఎఐటియుసి నేత సాయిన సన్యాసిరావు, ఇంటక్ నేత విందుల నారాయణరావు, సిఐటియు నేత ఆడారి వెంకటకృష్ణ, ఇఫిఎస్ కన్వీనర్ విందుల వరహాలు, లయన్స్ క్లబ్ ప్రతినిధి ఎం మస్తానరెడ్డి, సిడబ్ల్యూసి ప్రతినిధి జనపరెడ్డి నర్సింగరావు, సత్యసాయి భజన మండలి ప్రతినిధులు బివి సుబ్బారావు, జాజుల మోహనరావు, సోలార్ ప్యానల్ ప్రతినిధి బి రాము ప్రజా సంఘాల నేతలు విందుల మోహనరావు, దొడ్డిదేముడు పాల్గొన్నారు.

పశుగ్రాసం పెంపకంపై అవగాహన

సదస్సులో మాట్లాడుతున్న వెటర్నరీ డిడి కరుణాకరరావు

ప్రజాశక్తి -తగరపువలస : పశు గ్రాసం పెంపకంపై భీమిలి మండలం అమనాం, దాకమర్రిగ్రామాల్లో బుధవారం అవగాహనా సదస్సు లు నిర్వహించారు. దాకమర్రి పశు వైద్యాధికారి డాక్టర్ జి కాంతికిరణ్ అధ్యక్షతన జరిగిన సదస్సుల లో పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎన్.కరుణాకరరావు మాట్లాడుతూ, పశు గ్రాస పెంపకం, పోషక విలువలు తదితర విషయాల పై పాడి రైతులకు అవగాహన కల్పించారు. సహాయ సంచాలకులు డాక్టర్ బి వెంకటరమణ మాట్లాడుతూ, పాడి రైతులకు ప్రభుత్వపరంగా అందజేస్తున్న సౌకర్యాలు, పలు పథకాల రాయితీలను తెలియజేశారు. పశు బీమా పథకం ప్రయోజనాలను వివరించారు. గడ్డి కోసే యంత్రం కేవలం రూ 12 వేలకు లభిస్తుందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దశరథ గడ్డి పెంచుకోవడం ద్వారా ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల మేతకు ఉపయోగ పడుతుందన్నారు జిల్లా స్పెషల్ ఫ్యాకల్టీ డాక్టర్ మదీనా ప్రసాద్, అమనాం, దాకమర్రి సర్పంచ్‌లు దంతులూరి ఉమాదేవి, చెల్లూరి పైడప్పడు, అమనాం ఉప సర్పంచ్ చిట్టిబాబు పాల్గొన్నారు

ఎంఇఒగా శివరాణి

ప్రజాశక్తి -భీమునిపట్నం : భీమిలి ఎంఇఒ-1గా ఎం శివరాణి బుధవారం విధుల్లో చేరారు. విశాఖ క్వీన్ మేరీ హైస్కూల్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న ఆమెను భీమిలి ఎంఇఒగా నియమించారు. కొంతకాలంగా భీమిలి ఎంఇఒగా పని చేసిన కె. బాలామణి నగరంలోని సీతమ్మధార బదిలీపై వెళ్లారు.

తొమ్మిదవ రోజుకు

గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికుల దీక్షలు

దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న పోర్టు కార్మికులు

ప్రజాశక్తి -గాజువాక : అదాని గంగవరం పోర్టు యాజమాన్యం మొండివైఖరికి నిరసనగా నిర్వాసిత కార్మికులు చేపడుతున్న నిరవధిక నిరసనలు బుధవారం తొమ్మిదో రోజుకు చేరాయి. పెదగంట్యాడ గాంధీ జంక్షన్ వద్ద చేపడుతున్న దీక్షలకు స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టర్ లేబర్ యూనియన్, సిఐటియు ప్రతినిధులు సంఘీభావం ప్రకటించి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టీల్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె శ్రీనివాస్, నమ్మి రమణ మాట్లాడుతూ, గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. గంగవరం పోర్టు నిర్మాణానికి సర్వం త్యాగం చేసిన నిర్వాసిత కార్మికులు జీతాలు పెంచమంటే, యాజమాన్యం నిర్లక్ష్యంగా కార్మికులను ఉద్యోగాలు తొలగించడం దారుణమన్నారు. ఇప్పటికైనా పోర్టు యాజమాన్యం దిగొచ్చి, సంప్రదింపులతో సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేసేందుక తాము ప్రత్యక్షంగా పాల్గొంటామని హెచ్చరించారు.

గంగవరం పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నొళ్లి తాతారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండ చూసుకొని గంగవరం పోర్టు యాజమాన్యం కార్మికులు పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, పలు నోటీసులు పంపి, భయపెడుతోందన్నారు. నిర్వాసిత కార్మికులకు రూ. 22వేలు బేసిక్‌తో కనీస వేతనం రూ. 32వేలు అమలు, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవడం, ఇతర సమస్యలను పరిష్కరించకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులి రమణారెడ్డి, సిఐటియు స్టీల్‌జోన్ ప్రధాన కార్యదర్శి కొవిరి అప్పలరాజు, సిపిఎం నాయకులు పల్లేటి పోలయ్య, నాయకులు కణిత అప్పలరాజు, పాల వెంకయ్య దీక్షాశిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వాసుపిల్లి ఎల్లాజీ, గంటిపిల్లి అమ్మోరు, మాద అప్పారావు, పేర్ల నూకరాజు, కదిరి సత్యానందం, గంటిపిల్లి లక్ష్మయ్య, కొవిరి అమ్మోరు పాల్గొన్నారు

హెచ్‌పిసిఎల్, స్టీల్ కార్మికుల మద్దతు

ములగాడ: అదానీ గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు న్యాయమైన పోరాటానికి మద్దతుగా బుధవారం హెచ్‌పిసియల్ కళ్యాణి గేట్ వద్ద సిఐటియు మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆందోళనకు అధ్యక్షత వహించిన సిఐటియు జోన్ అధ్యక్షులు కె. పెంటారావు మాట్లాడుతూ,కార్మికుల పట్ల గంగవరం పోర్టు యాజమాన్యం మొండివైఖరి విడనాడి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. జోన్ ప్రధానకార్యదర్శి, హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, కనీస వేతనాలు కోసం పోరాడుతున్న ఉద్యోగులను విధుల నుంచి తొలగించడం

సంఘీభావం తెలుపుతున్న స్టీల్‌ప్లాంట్ కార్మికులు

హెచ్‌పిసిఎల్ కార్మికుల సంఘీభావ నిరసన

చట్టవిరుద్ధమన్నారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ సూచనలు సైతం బేఖాతరు చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పోర్టు యజమాని అదానిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.నరేష్, డి.రాజేష్, బాలరాజు, ప్రేమ్, మహేంద్ర, విష్ణు, శ్రీను, సురేష్, ఎస్.నాగేంద్ర, వెంకటేష్, కుమార్ పాల్గొన్నారు.

ఉక్కునగరం : అదాని గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికుల పోరాటానికి స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ సిఐటియు నేతలు సంఘీభావం తెలిపారు. పెదగంట్యాడ గాంధీ విగ్రహం వద్ద దీక్షాశిబిరం వద్ద యూనియన్ అధ్యక్షుడు జె శ్రీనివాసరావు, ఉప ప్రధాన కార్యదర్శి. పి మసేను. నాయకులు. పి వరహాలు, పి నారాయణ, ఎన్.కృష్ణ, అంకంరెడ్డి శ్రీను, నమ్మి చంద్రరావు. శ్యామ్, శశిభూషణ్ వెళ్లి ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.

ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రి వైద్యునికి అరుదైన గౌరవం

డాక్టర్ గుళ్ళపల్లి ఎస్.రావు

ప్రజాశక్తి - ఆరిలోవ :2023 సంవత్సరానికి యుకెలోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలో నిర్వహించిన 106వ ఆక్స్‌ఫర్డ్ ఆప్తాల్మాజికల్ కాంగ్రెస్‌లో పాల్గొని, ప్రసంగించే అరుదైన అవకాశం, గౌరవం ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపనాధ్యక్షులు డాక్టర్ గుళ్ళపల్లి ఎస్.రావుకు దక్కింది. 106 సంవత్సరాల చరిత్రలో ఈ సదస్సులో ఉపన్యసించిన మొట్టమొదటి భారతీయ ఆప్థమాలజిస్ట్‌గా డాక్టర్ రావుకు అవకాశం దక్కడం దేశానికి గర్వకారణమని పలువురు అభినందించారు. ఆక్స్‌ఫర్డ్ కాంగ్రెస్ సదస్సులో కార్నియా కేర్ సిస్టమ్, ఎవల్యూషన్ అనే అంశంపై చేసిన ప్రసంగం పలువురి ప్రశంసలు అందుకుంది. సదస్సుకు డాక్టర్ రావు ప్రసంగం హైలెట్‌గా నిలిచిందని ఆక్స్‌ఫర్డ్ ఆప్తమాలజికల్ కాంగ్రెస్ మాస్టర్ డాక్టర్ టిమోటి డాట్స్ కొనియాడారు.

నేడు కనకమహాలక్ష్మి పండుగ

మాధవధార కనక మహాలక్ష్మి దేవాలయం

ప్రజాశక్తి మాధవధార : మాధవధార సీతమ్మ గార్డెన్స్‌లోని. కనక దుర్గాలమ్మ, గాయత్రీదేవి, కనక మహాలక్ష్మి అమ్మవార్ల పండుగలు ఆలయ ధర్మకర్త ననపల కీర్తి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్నారు. రాష్ట్రంలో మరెక్కడా లేనివిధంగా మూడు దేవాలయాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. కనక మహాలక్ష్మి అమ్మవారు విగ్రహం ఈ ఆలయంలో ఉండేది. ఈ ఆలయం పెద్దగా అభివృద్ధికి నోచుకోలేదు. ఎవరూ పట్టించుకోకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు నెలవుగా మారింది. అప్పట్లో ననపల సీతారామాంజనేయులు కార్పొరేటర్‌గా ఎన్నికైన సమయంలో ఈ ఆలయాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు. తమ సొంత నిధులతో కనకదుర్గాలమ్మ గాయత్రీ దేవి కనకమహాలక్ష్మి అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠించారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేశారు. మూడు దేవాలయాల్లో నిత్యం పూజలు జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ ఆలయాలను అనుకొని ఉన్న మర్రిచెట్టుకు పాతికేళ్ల చరిత్ర ఉంది. ఏటా దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ భక్తులకు చీరల పంపిణీ వంటి వివిధ సేవా కార్యక్రమాలు, పలు సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఆలయ ప్రాంగణంలో వినాయకుడు, నవగ్రహ మండపాలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు, ఆలయ ధర్మకర్త కీర్తి వెల్లడించారు.

పండుగకు ఏర్పాట్లు పూర్తి

సీతన్న గార్డెన్స్‌లో గురువారం నిర్వహించనున్న కనక దుర్గాలమ్మ, కనక గాయత్రీ దేవి, కనకమహాలక్ష్మి అమ్మవారు పండుగకు అన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్త ననపల కీర్తి తెలిపారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పండుగ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు

వికలాంగ బాలల హక్కులపై సమీక్ష

వికలాంగ బాలల వివరాలపై ఆరా తీస్తున్న సీతారాం

ప్రజాశక్తి -పిఎం పాలెం : జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన పిల్లల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమానికి అధికారులు చేపడుతున్న చర్యలపై బక్కన్నపాలెంలోని టిసిపిసి సెంటర్‌లో ఏపి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో 18 ఏళ్లలోపు వికలాంగ పిల్లలు ఎంతమంది, వారిని ఎన్ని రకాలుగా గుర్తించారు, ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు, వారికి అందిస్తున్న ఉపకరణాలు వంటి వివరాలను సంబంధితశాఖ ఎడి ఆర్.మాధవిని అడిగి తెలుసుకున్నారు. వికలాంగ బాలల కోసం జిల్లాలో ప్రభుత్వ, స్వచ్ఛందసంస్థల ఆధీనంలో నిర్వహిస్తున్న పాఠశాలు, అందులోని విద్యార్థుల వివరాలపై ఆరా తీశారు..

ఈ సందర్భంగా కమిషన్ సభ్యుడు సీతారాం మాట్లాడుతూ సమీక్షలో పిల్లల సంక్షేమం, హక్కులతో ముడిపడి ఉన్న అనేక సమస్యలు, ప్రాధాన్యతలు గుర్తించామని, పరిష్కారానికి కమిషన్ చైర్‌పర్సన్ కె.అప్పారావు సారథ్యంలో రాష్ట్ర ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు సిఫారసులు, ఆదేశాలు జారీచేస్తామన్నారు.

సమావేశంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ఎంఆర్ఎల్.రాధ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సత్యన్నారాయణ, సిడిపిఒ ఎం.శ్రీదేవి, సూపర్‌వైజర్లు బి.సరిత, ఎ.లక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రమేష్, ఐసిపిఎస్ ప్రతినిధి ఎ.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోరు యాత్రను జయప్రదం చేయాలి

ఐద్వా జిల్లా అధ్యక్షులు మాణిక్యం

ప్రజాశక్తి- పరవాడ

మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా హింసపై పోరుయాత్ర పేరుతో ఈ నెల 28 నుండి ఆగస్టు 9వ తేదీ వరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహిళా జాతాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యం పిలుపునిచ్చారు. మండలంలోని వాడ చీపురుపల్లి గ్రామంలో ఐద్వా ఆధ్వర్యాన బుధవారం జరిగిన సదస్సులో మాణిక్యం మాట్లాడుతూ మద్యం, మత్తు పదార్థాలు నియంత్రించాలని, హింసలేని సమాజం కోసం చేయ చేయ కలుపుదాం అనే కార్యక్రమం ఈనెల 28 నుండి ఆగస్టు 9 వరకు జరుగుతుందని చెప్పారు. రాష్ట్రస్థాయి యాత్ర జయప్రదానికి ప్రజలందరూ ఆర్థికంగా సహకరించాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో చిన్నారులు, మహిళలపై హింస రోజురోజుకీ విపరీతంగా పెరుగుతుందని తెలిపారు. మహిళల మల్ల యోధులు ఢిల్లీలో చేసిన ఆందోళన చేపడితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల చాలా నిర్లక్ష్య ధోరణంతో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళలపై హింసను అరికట్టే వరకు మనం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా జాయింట్ కార్యదర్శి ఆర్ లక్ష్మి, నాయకులు కె ఆదిలక్ష్మి, రత్నకుమారి, గండి లక్ష్మి, నూకాలమ్మ, ఏ లక్ష్మీ, రత్నకుమారి, పార్వతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఐద్వా నాయకులు, మహిళలు

ఉషాదేవి దంపతులను సత్కరిస్తున్న నాయకులు

మల్లునాయుడుపాలెం పాల సొసైటీ అధ్యక్షులుగా ఉషాదేవి

ప్రజాశక్తి- సబ్బవరం

మండలంలోని మల్లునాయుడుపాలెం విశాఖ డెయిరీ పాల సొసైటీ అధ్యక్షులుగా సబ్బవరపు ఉషాదేవి బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఉషాదేవి సత్యం దంపతులను ఘనంగా సత్కరించారు. కోటాన దేముడు అధ్యక్షతన జరిగిన సభలో సర్పంచ్ బోను దేముడమ్మ గంగు నాయుడు, మాజీ ఎంపిపి గండి దేముడు, ఎంపిటిసి గొర్లి కనక రాజు, మాజీ జెడ్పిటిసి గేదెల సత్యనారాయణ పాల్గొని నూతనంగా ఎన్నికైన ఉషాదేవిని అభినందించారు. సొసైటీ డైరెక్టర్‌గా గండి మంగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రొంగలి వెంకట రమణ, డైరెక్టర్లు పైల సత్యనారాయణ, అనిమిరెడ్డి నాగరాజు, గండి శ్రీరాములు, రొంగలి పైడితల్లి, గండి సత్యనారాయణ, రావిపల్లి నరేష్, రొంగలి సన్యాసిరావు, సింగంపల్లి వెంకట రమణ, సొసైటీ పిఎస్ కరణం రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎండిఎం కార్మికుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి- అనకాపల్లి

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ అనకాపల్లి జిల్లా విద్యాశాఖ ఏడీ రవిబాబుకి ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విలీనం పేరుతో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, 9, 10 తరగతులకు వంట చేస్తున్న కార్మికులకు వేతనాలు కేటాయించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.ప్రసన్న, ఉపాధ్యక్షులు శ్రీదేవి, షేక్ బీబీ, ఎస్,అమ్మాజీ, బి.ఉమ, పార్వతి, సహాయ కార్యదర్శులు అమ్మాజీ, సత్యసాయి, బి.లక్ష్మి, రమణమ్మ, కె,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, యూనియన్ నాయకులు

గుంతలతో గుండెలు జారుతున్నాయ్..!

దారి పొడవునా గోతులే...

ప్రజాశక్తి - యలమంచిలి

దారి పొడవునా గుంతలే..! గమ్యం చేరాలంటే చుక్కలు కనిపిస్తాయ్..!! యలమంచిలి రామనగర్ రైల్వే గేటు నుండి పరమేశ్వరి థియేటర్ మీదుగా స్టేషన్ రోడ్డు చేరుకోవాలంటే దారుణమైన ఒడిదొడుకులు ఎదుర్కోక తప్పడం లేదు. అదే దారిలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిత్యం ప్రయాణిస్తున్నా చక్కదిద్దే చొరవ లేదు. ఉన్న రెండు ఫర్లాంగుల దూరంలోనూ అడుగుకో గుంత.. గజానికో గొయ్యి అఘోరించింది. నిర్వహణ నిధులు విడుదలకాక, మరమ్మతులు చేపట్టక, శాశ్వత రోడ్డు నిర్మాణానికి నిధులు లేక ప్రగతి దారులు నామరూపాల్లేకుండా పోయాయి. రామనగర్ గేటు దాటి రైల్వే వారు వేసిన రోడ్డు దాటిన మరుక్షణం మున్సిపాలిటీ రోడ్డు నరకం చూపిస్తోంది. నిత్యం ఈ రోడ్డులో వందల సంఖ్యలో ఆటోలు, మోటారు సైకిళ్ళు, కార్లపై ప్రయాణాలు సాగిస్తుంటారు. సుమారు 12 గ్రామాల ప్రజలు ఇదే మార్గంలో ప్రయాణిస్తున్నారు. ఇటీవల 432 టిడ్కో ఇళ్లు కూడా ఈ ప్రాంతంలోనే ప్రారంభించారు. వారు కూడా ఇదే రోడ్డులో ప్రయాణించాలి. గోతుల వల్ల చిన్న వర్షం పడితే చాలు ఒళ్లు, బైకులు గుల్లవుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రయాణ సమయం రెట్టింపు కావడంతో పాటు దెబ్బతిన్న వాహనాల బాగుజేత మరో ప్రతిబంధకంగా తయారైందని వాహనదారులు వాపోతున్నారు. స్పందనలో నిలదీస్తున్నా, జవాబుదారీ తనం కానరావడం లేదు. ఇప్పటికైనా, ఎన్నికల ఏడాదైనా వీటికి మోక్షం లభిస్తుందని ప్రయాణికులు ఆశతో ఎదురు చూస్తున్నారు.

పరమేశ్వరి థియేటర్ దగ్గర అడుగడుగునా ఉన్న గోతులు

పెద్ద పెద్ద గోతులు ఉన్న రైల్వే స్టేషన్ నుండి రామనగర్ వెళ్లే రోడ్డు

మాట్లాడుతున్న సిఐ తాతారావు, చిత్రంలో ఎస్ఐ రామకృష్ణ

22 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-కె.కోటపాడు

తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా గంజాయి తరలిస్తుండగా, మండలంలోని ఆనందపురం జంక్షన్‌లో పోలీసులు పట్టుకున్నారు. కె.కోటపాడు పోలీసు స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను సిఐ ఎస్.తాతారావు వెల్లడించారు సిఐ కథనం ప్రకారం.... విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం ఉదయం ఆనందపురం జంక్షన్‌లో ఎ.కోడూరు ఎస్ఐ బి.రామకృష్ణ వాహనాలను తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో ఒక వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా, అనుమానంతో ఎస్ఐ రామకృష్ణ తన సిబ్బందితో ఆ వ్యక్తిని వెంబడించి పట్టుకున్నారు. ఆయన వద్ద ఉన్న 22 కేజీల గంజాయిని, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. నిందితుడు తమిళనాడు రాష్ట్రం మదురైకు చెందిన రాజేష్ కన్నన్ సౌందర్య పండిను అరెస్టు చేసి చోడవరం కోర్టులో హాజరు పర్చగా, కోర్టు రిమాండ్ విధించింది. దీంతో నిందితుడిని విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ సమావేశంలో ఎ.కోడూరు ఎస్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి

ప్రజాశక్తి-అనకాపల్లి

ఎన్‌టిపిసి సింహాద్రి సౌజన్యంతో భారత ప్రభుత్వ సంస్థ సిఐపిఈటి విజయవాడలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ శేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే 30 మంది శిక్షణ తీసుకుంటుండగా మరో 30 మందికి అవకాశం కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా పరవాడ మండల పరిధిలో స్థానికులై ఉండి 18 నుంచి 30 సంవత్సరాల లోపు వయస్సు గల పదవ తరగతి చదివిన వారు అర్హులని పేర్కొన్నారు. ఆరు నెలల శిక్షణ అనంతరం ధ్రువపత్రంతోపాటు విశాఖ, అనంతపురం, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, మైసూరు వంటి ప్రాంతాల్లో ప్లాస్టిక్ అనుబంధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి తోపాటు రూ.3వేలు స్టైఫండ్ అందజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ కోసం 7893586494 నెంబర్‌కు ఈనెల 15లోగా సంప్రదించాలని కోరారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో అందరికీ ఆరోగ్యం

ప్రజాశక్తి-అనకాపల్లి

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా అందరికీ ఆరోగ్యం చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్ తెలిపారు. తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గోపాలపురం వెల్నెస్ సెంటర్‌ను ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను, మందులు, ఈ ఆశా యాప్ లాగిన్, డయాగ్నస్టిక్స్ వంటి అంశాలపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్, కమ్యూనికబుల్ డిసీజెస్ సర్వే, గర్భిణుల ఆబా ఐడి లింకేజ్ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి వాణి జగదీశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ డాక్టర్ హేమంత్

భూమి పూజ చేస్తున్న తోటాడ సర్పంచ్ మంగవేణి

తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి మునగపాక రూరల్

మండలంలోని తోటాడ జిలాల పరిషత్తు ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం బుధవారం సర్పంచ్ దొడ్డి మంగవేణి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. హైస్కూలుకు ఎదురుగా ఉన్న ఆట స్థలం ప్రాంగణంలో వీటిని నిర్మాణం చేస్తున్నారు. ఈ సందర్భంగా హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు బి.కుమార్ మాట్లాడుతూ నాడు నేడు మొదటి విడతలో పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేసుకున్నామని, రెండవ విడతలో మంజూరైన నిధులతో అదనపు తరగతి గదులను త్వరితగతిన నిర్మించడం జరుగుతుందని చెప్పారు. ఇవి పూర్తయితే పాఠశాల విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా అన్ని సౌకర్యాలు కల్పించినట్లవుతుందని తెలిపారు. కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ సూరిశెట్టి భాస్కరరావు, ఉప సర్పంచ్ కొత్తలంక లక్ష్మి, గ్రామ పెద్దలు దొడ్డి కోటేశ్వరరావు, త్రినాధ్, కమిటీ సభ్యుడు బొడ్డేటి శ్రీనివాస్, సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ కాండ్రేగుల వెంకట రెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

14న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-అనకాపల్లి

మండలంలోని అల్లిఖానుడిపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఈ నెల 14 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ మరమ్మతులు, జగనన్న కాలనీకి విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులు చేపడుతున్న కారణంగా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పచ్చిమేతతో అధిక పాల దిగుబడి

ప్రజాశక్తి- కశింకోట

పాడి పశువులకు పచ్చి మేత వేయడం వల్ల అధిక పాల దిగుబడి సాధించవచ్చని నరసింగపల్లి పశువైద్యాధికారి డాక్టర్ చైతన్య మణి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని జగనన్న పాలవెల్లువ గ్రామాలైన అమీనా సాహెబ్ పేట, నర్సాపురంలో పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా పాడి రైతులతో సమావేశం నిర్వహించి క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడికి ఆధారం పచ్చిమేత అని, పాల ఉత్పత్తిని పెంచడానికి నాణ్యమైన పశుగ్రాసాన్ని సాగు చేసుకోవాలని సూచించారు. పాడి రైతులు తప్పనిసరిగా మేలు జాతి పచ్చగడ్డి, కాయ జాతి గడ్డితో పాటు పప్పు జాతి గడ్డిని కూడా పెంచుకోవాలని కోరారు. కాయ జాతిలో ఆస్ట్రేలియన్ రెడ్ నేపియర్, సూపర్ నేపియర్, గినిగడ్డి ఇంకా చాలా రకాలు ఉన్నాయని తెలిపారు. పప్పు జాతిలో బొబ్బర్లు, ఉలవలు, పిల్లి పెసర, జనుము, దశరథ గడ్డి ఉన్నాయన్నారు. కార్యక్రమంలో భాగంగా పలువురు రైతులకు, సూపర్ నేపియర్ కణుపులని, జొన్న విత్తనాలను పంపిణీ చేశారు. గ్రామంలో ప్రతి ఒక్క చేల్లో కనీసం 2 సెంట్ల భూమిని గడ్డి కోసం వినియోగించడం చూసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గోపాల మిత్ర సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

రైతులకు గడ్డి కనుపులను అందిస్తున్న పశువైద్యాధికారి చైతన్యమణి

జగనన్న సురక్షతో లబ్ధిదారులకు మేలు

ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపిపి లక్ష్మి, జెడ్‌పిటిసి శ్రీధర్‌రాజు

ప్రజాశక్తి-కశింకోట

జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల లబ్ధిదారులకు మేలు జరుగుతుందని ఎమ్‌పిపి కలగా లక్ష్మి, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు అన్నారు. మండలంలోని ఉగ్గినపాలెం గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఇంటిగ్రేటెడ్ పత్రం 498, ఆదాయ ధ్రువపత్రాలు 153, కుటుంబ సభ్యుల ధ్రువపత్రాలు 4, రేషన్ కార్డులకు సంబంధించిన 30 పత్రం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కలగా గున్నయ్యనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నమ్మి మీనా, ఎమ్‌పిడిఓ రవికుమార్, తహశీల్దారు సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

అనకాపల్లి : ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటి వద్దకే ప్రభుత్వం లబ్ధిదారులకు కావలసిన ధ్రువపత్రాలను జగనన్న సురక్ష పథకం కింద అందజేస్తుందని మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అన్నారు. మండలంలోని రేబాక, పిసినికాడ గ్రామ సచివాలయాల వద్ద బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన గొర్లి సూరిబాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఇళ్ల స్థలం లేకపోతే జగనన్న సురక్ష ద్వారా దరఖాస్తు చేసుకుంటే 90 రోజుల్లోగా మంజూరు చేస్తారని తెలిపారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో కేవీ నరసింహారావు, సర్పంచ్ మార్టూరు సన్యాసమ్మ, మార్టూరు లక్ష్మణ్, ఎంపీటీసీ మంత్రి సంతోషం, మంత్రి సత్యనారాయణ, ఈవోపీఆర్డి కె.ధర్మారావు, పిసినికాడ సర్పంచ్ యల్లపు వెంకట రమేష్, ఎంపీటీసీ మొల్లేటి హైమా శివాజీ పాల్గొన్నారు.

చోడవరం : ప్రజల అవసరాలను తీర్చడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మరేదీ సాటి రాదని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలో దుడ్డుపాలెం గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులకు వివిధ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే సర్టిఫికెట్ల కోసం గతంలో మండల కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు సచివాలయాల్లో అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, ఇఒపిఆర్‌డి చైతన్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏడవక సత్యారావు, వైసిపి నాయకులు శ్రీరామ్మూర్తి మాస్టారు పాల్గొన్నారు.

కె.కోటపాడు : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమయ్యే ధ్రువపత్రాలు ఎటువంటి రుసుము తీసుకోకుండా అందజేయడం జరుగుతుందని ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అన్నారు. మండలంలోని కింతాడ, కె.సంతపాలెం గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. కింతాడ సచివాలయంలో తహసిల్దార్ రమేష్ బాబు బృందం కార్యక్రమం నిర్వహించగా, కె. సంతపాలెంలో ఎంపీడీవో కె.శచిదేవి బృందం జగనన్న సురక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, సర్పంచులు బండారు ముత్యాల నాయుడు, చల్ల మంగ, ఎంపీటీసీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి : ప్రజల ముంగిటకు ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తుందని ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. మండలంలోని చినదొడ్డిగల్లు, జానయ్యపేట గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. చినదొడ్డిగల్లులో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామరాజు, తహసీల్దార్ అంబేద్కర్, డిటి నీరజ,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపిపి ఈశ్వరరావు, సర్పంచ్ చందర్రావు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు, వైసిపి మండల శాఖ అధ్యక్షులు పాపారావు, నాయకులు మణి రాజు, సత్తిబాబు, భార్గవ్, వర్మ పాల్గొన్నారు.

మాడుగుల : జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీఓ మీనా కుమారి, తహసీల్దార్ పివి రత్నం అధ్వర్యంలో బృందాలు పలు గ్రామాల సచివాలయాల వద్ద ప్రజలకు వివిధ రకాల ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం.కోడూరు గ్రామంలో బుధవారం సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఆధ్వర్యంలో తహసీల్దార్ రత్నంకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక పిఎసి ఎస్ అధ్యక్షులు గొల్లవిల్లి రాజేష్, వైసిపి గ్రామ శాఖ అధ్యక్షులు పడాల అప్పలనాయుడు పాల్గొన్నారు.

కొత్తకోట : రావికమతం మండలం కన్నంపేటలో తహసీల్దార్ మహేశ్వరరావు, కొమిరలో ఎంపిడిఓ వెంకన్నబాబు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. కన్నంపేటతో పాటు శ్రీరామ్ నగర్ కాలనీ, వమ్మవరం గ్రామాలకు చెందిన సుమారు 572 మందికి, కొమిర, మత్స్యపురం గ్రామాలకు చెందిన 456 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దంట్ల రమణ, ఆర్ఐ చినబ్బాయి, గ్రామ సర్పంచ్ దంట్ల సత్యవతి, తోట సంజీవి, మర్రివలస ఎంపిటిసి సభ్యులు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ : మండలంలోని లింగంపేట సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు 565 ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, ఎంపిపి మణికుమారి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సుజాత, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ, సర్పంచ్ సంతోష్, ఎంపిటిసి మహాలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

సీతమ్మధార : చివరి లబ్ధిదారు వరకు శతశాతం అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వైసిపి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు అన్నారు. 46వవార్డు శాంతినగర్ సచివాలయం వద్ద నిర్వహించిన సురక్ష శిబిరంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ

ధ్రువపత్రాలు అందజేస్తున్న వైసిపి నేత కెకె.రాజు

ధ్రువపత్రాలు అందజేస్తున్న చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, జోనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, తహశీల్దార్ జయ, ఎపిడి పద్మావతి, శైలజ, సీనియర్ నేతలు బలిరెడ్డి గోవింద్, కె.చిన్న పాల్గొన్నారు.

26వ వార్డులో

26వవార్డు శాంతిపురం, లాల్ బహుదూర్ శాస్త్రి పార్కు వద్ద జగనన్న సురక్ష శిబిరంలో నెడ్‌క్యాప్ ఛైర్మన్ కెకె.రాజు పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో వార్డు వైసిఇప ఇన్‌ఛార్జి పీలా వెంకటలక్ష్మి, మాజీ కార్పొరేటర్ పోతు సత్యనారాయణ, బులుసు జగదీశ్, డైరెక్టర్ పాండవ శ్రీను, డిప్యూటీ తహశీల్దార్ త్రినాధరావు, నేతలు శేషు, నవాబ్, అమ్మాజీ, బాబ్ జాన్, గౌస్య, సుశీల, రమాదేవి, పాల్, ప్రకాష్, రోయ్, జి.లక్ష్మి, లలిత, ఫరూక్, విజయలక్ష్మి, సంతోష్ పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని గిడిజాల, కణమాం పంచాయతీలలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల కోసం 130 మంది దరఖాస్తులు చేసుకున్నారు. దిబ్బడిపాలెం, వేమగొట్టిపాలెం, లక్ష్మీదేవి పేట, గిడిజాలలో శ్మశానవాటిక నిర్మాణానికి రూ.32 లక్షలు నిధులు మంజూరు చేయాలని వైస్ ఎంపిపి పాండ్రంకి శ్రీను, సర్పంచ్ సినగం అప్పలరాజు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కణమాంలో 200 మందికి ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని, ఎపిఐఐసికి ఇచ్చిన భూములకు నష్ట పరిహారం అందించాలని, సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని సర్పంచ్ ఆబోతు అప్పలరాము తదితరులు ఎమ్మెల్యేకు విన్నవించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ లవరాజు, తహశీల్దార్ రామారావు, జెడ్‌పిటిసి పోరాట వెంకటరావు, ఎంపిపి మజ్జి శారద ప్రియాంక, వైఎస్ ఎంపిపి బొట్ట ధనలక్ష్మి రామకృష్ణ, స్థానిక సర్పంచులు శినగం అప్పలరాజు, ఆబోతు అప్పలరాము, నాయకులు బంక సత్యనారాయణ, మజ్జి వెంకటరావు, శ్రీకాంత్‌రాజు, బి మణిశంకర్ నాయుడు, జి.శ్రీను, బిఆర్‌బి నాయుడు, కోరాడ ముసలి నాయుడు, రౌతు శ్రీను పాల్గొన్నారు

తగరపువలస : భీమిలి మండలంలోని మజ్జిపేట, మూలకుద్దు గ్రామాల్లో బుధవారం సాయంత్రం జగనన్న సురక్ష కార్యక్రమాలలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మజ్జి సూరినాయుడు, కొల్లి పార్వతి, జెడ్‌పిటిసి గాడు వెంకటప్పడు, రేఖవానిపాలెం, సింగనబంద సర్పంచ్‌లు సమ్మిడి శ్రీనివాసరావు, జివి నారాయణ, ఎఎంసి ఛైర్మన్ యలమంచిలి సూర్య నారాయణ, వైసిపి నేతలు సిరిగిడి ఈశ్వరరావు, కొల్లి కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఆరిలోవ : 10వ వార్డు వైసిపి నాయకులు, మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో వివేకానందనగర్ జివిఎంసి పార్కులో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో పార్టీ తూర్పు సమన్వయకర్త, విఎంఆర్‌డిఎ ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మల, జెడ్‌సి కనకమహాలక్ష్మీ పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. లబ్దిదారులు అవసరమైన ధృవపత్రాలను ఉచితంగా పొందేందుకు వాలంటీర్లు ద్వారా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు ప్రత్యేకాధికారి రమేష్, వైదా నారాయణరావు, బీజపు పైడిరాజు పాల్గొన్నారు.

కేన్సర్ బాధితునికి రూ.25వేలు సహాయం

ప్రజాశక్తి - కశింకోట

మండలంలోని బయ్యవరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త వీరాబత్తిని సత్యనారాయణ కొంత కాలంగా కేన్సర్ వ్యాధితో బాధపడుతుండగా, తెలుగు రైతు జిల్లా అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు రూ.25వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి సమక్షంలో బుధవారం బాధితుడు సత్యనారాయణకు అందించారు. ఈ సందర్భంగా గొంతిన శ్రీనివాసరావు సత్యనారాయణకు ధైర్యం చెప్పారు. ఆపరేషన్ చేయించుకుని ఆరోగ్యంగా వుండాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి దుర్గునాయుడు, జెర్రిపోతుల నూకి నాయుడు, ఎస్‌కె.బాబర్, శీరం వెంకట లక్ష్మి, చెట్టుబిల్లి అప్పల నాయుడు, గొల్లవిల్లి ప్రవీణ్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

కేన్సర్ బాధితుడు సత్యనారాయణకు ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

సంత మార్కెట్ వద్ద హెల్త్ సర్వే

ప్రజాశక్తి-కశింకోట

మండలంలోని తాళ్ళపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక సంత మార్కెట్ వద్ద వైద్య ఆరోగ్య సిబ్బంది బుధవారం హెల్త్ సర్వే నిర్వహించారు. ప్రజల ఆరోగ్య లక్షణాలపై ట్యాబ్‌ల్లో నమోదు చేశారు. ఈ సందర్భంగా మహిళా ఆరోగ్య కార్యకర్త ఎన్.అమ్మన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమకు ఉన్న అనారోగ్యం సమస్యలను తెలియాలన్నారు. వ్యాధి లక్షణాలను బట్టి ఆయుస్మాన్ భారత్‌లో నమోదు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక పర్యటన

-పాఠశాలలో నాడు - నేడు పనుల పరిశీలన

ఉపాధ్యాయునితో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో జిల్లా కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి బుధవారం విస్తృతంగా పర్యటిం చారు. ముందుగా మారుమూల ప్రాంతంలో ఉన్న కొత్తఎల్లవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌ను పరిశీలించారు. రూ.50లక్షలతో చేపడుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. అనంతరం 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రతీ క్లాస్‌కు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు విద్య సక్రమంగా అందుతుందా లేదా అనే అంశంపై రెండు గంటల పాటు తరగతి గదుల్లో వారితో మాట్లాడారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించరు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. గ్రామంలో జరుగుతున్న ఆర్‌బికే, గ్రామ సచివాలయం, విలేజ్ క్లినిక్ పనులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం కొత్తఎల్లవరంలో అధికారులతో రివ్యూ నిర్వహించారు. కొత్త ఎల్లవరం, కసిమి పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి. వాటి వివరాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని, ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రధానంగా అధికారుల పనితీరు బాగుంటే ప్రజల సమస్యలు తగ్గ తాయన్నారు. తాగునీటి సమస్య, వ్యాధులు లేకుండా ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో జయరాం, జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ, ఎంఇఒ సత్యనారాయణ, గొలుగొండ ఐసిడిఎస్ పిఒ శ్రీగౌరి, తహశీల్దార్ ఆనందరావు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, మండలశాఖల అధికారులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలి

ప్రజాశక్తి -కొత్తకోట: కస్తూర్బా గాంధీ రెసిడెన్సీయల్ పాఠశాలలలో స్థానిక గిరిజన విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే.గోవిందరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ చోడవరం నియోజకవర్గంలో రోలుగుంట. రావికమతం. బుచ్చయ్యపేట. చోడవరం మండలాల్లో కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయన్నారు. నాన్ షెడ్యూల్ గిరిజన విద్యార్థులు ఏప్రిల్ నెలలో రావికమతం మండలం ధర్మవరం గ్రామం పిటిజీ తెగకు చెందిన గోరా షర్మిల, టి.అర్జాపురం శివారు డోలావానిపాలెంకు చెందిన డోల తెజేశ్వని, సోముల భార్గవి తదితర బాలికలు గర్నికం, రోలుగుంట, నర్సీపట్నం కస్తూర్బా పాఠశాలలకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసారని తెలిపారు. వీరికి ప్రవేశం కల్పింపించలేదన్నారు. స్థానిక ఆయా పాఠశాలల్లో అడిగేతే సీట్లు అమరావతిలోనే కేటాయిస్తున్నారని, తమకు సంబంధం లేదని కస్తూర్బా పాఠశాలల ఎస్‌వోలు సమాధానం చెబుతున్నారని పేర్కొన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలు నాన్ షెడ్యూల్ గిరిజనులకు అందుబాటులో లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక రాజకీయ నాయకులు జోక్యం, సిపార్స్ పెరగడంతో నిరుపేద గిరిజనులు నాణ్యతమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని దరఖాస్తు చేసిన గిరిజనులు అందరికీ కస్తూర్బా గాంధీ పాఠశాలలో సీట్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

అణుకు రహదారిపై అధికారుల్లో స్పందన

-ఫలిస్తున్న గిరిజనుల రిలే దీక్షలు

దీక్షలో కూర్చున్న గిరిజనులు

ప్రజాశక్తి -కోటవురట్ల:వారం రోజులుగా అణుకు గిరిజనులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షల పట్ల అధికారుల్లో స్పందన లభించింది. మండల పరిషత్ అధికారులు, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు ఇచ్చిన సమాచారం మేరకు.. అణుకు గ్రామానికి రహదారి ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా స్థాయి అధికారుల నుండి మండల పరిషత్తు అధికారులకు ప్రతిపాదనలు రూపొందించి పంపాలని ఆదేశాలు అందాయి. దీంతో, మండల, గ్రామస్థాయి తీర్మానాలు సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు ఇంజనీరింగ్ అధికారులు ఐదు కిలోమీటర్ల రోడ్డుకు అంచనాలు సిద్ధం చేశారు. 4.45 కోట్లతో రోడ్డుకు ఉపాధి హామీ నిధుల నుండి నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు జిల్లా స్థాయి అధికారులకు పంపించేందుకు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు.

కొనసాగిన గిరిజనుల రిలే దీక్షలు

కోటవురట్ల: తమ గ్రామానికి రోడ్డు, పాఠశాల సౌకర్యం కల్పించాలని అణుకు గ్రామానికి చెందిన గిరిజనులు చేస్తున్న దీక్ష ఆరవ రోజు కొనసాగింది. పెద్ద సంఖ్యలో అణుకు గ్రామస్తులు దీక్షలో పాల్గొని రహదారి, పాఠశాల నిర్మాణం చేపట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎండనక, వానక గిరి పుత్రులు చేస్తున్న నిరాహార దీక్ష పట్ల మండల వ్యాప్తంగా పలు సంఘాల నాయకుల మద్దతు పెరుగుతోంది. గిరిజన గ్రామానికి కనీస వసతులు కల్పించకపోవడం అన్యాయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డేవిడ్ రాజు, అణుకు గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.

పట్టాలివ్వాలని ఆందోళన

నినాదాలు చేస్తున్న నేతలు

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్:మూడు తరాల నుండి ఇనాం భూములు సాగు చేసి వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్న సుమారు 500 కుటుంబాలకు పట్టాలు ఇవ్వాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. బుధవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, గొలుగొండ మండలం కొత్తఎల్లవరం గ్రామ పంచాయతీకి చెందిన సుమారు 1400 ఎకరాల భూమిని ఎల్లవరం, రాజుపేట గ్రామాలకు చెందిన 500 మంది రైతులు సుమారు 75 సంవత్సరాల నుండి సాగు చేసుకొని బతుకుతు న్నారన్నారు. ఈ భూమిలో 1/3 వంతు భూమికి సంబంధించి ఇనాందారులకు 2/3 వంతుకి డబ్బులు రూపంలో ఇవ్వడానికి రైతులు అంగీకరించినప్పటికీ ఇనాందారులు ముందుకు రాలేదన్నారు. భూమిని సాగు చేసుకున్నప్పటికీ వీరికి పట్టా పాసు పుస్తకాలు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిరంజీవి, నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, డాక్టర్ నారాయణరావు పాల్గొన్నారు.

పశువుల పాక దగ్ధం

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలో రత్నంపేట గ్రామంలో మంగళవారం రాత్రి పెద్దాడ వెంకునాయుడు పశువుల పాకకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించి దగ్ధం చేశారు. పశువుల పాకలో ఉన్న దూడ పారిపోగా శూడిలో ఉన్న ఆవు కాలి పోయింది. వెంకునాయుడు ఎప్పటిలాగే సాయంత్రం పశు వులను పాకలో కట్టి టీడీపీ సభకు వెళ్లాడు. వచ్చిన అరగంటలో పాక దగ్ధమైన పశునష్టం జరిగింది. పశువుల పాకను కావాలనే ఉద్దేశ్యంతో నిప్పు అంటించారని ఆవేదన వ్యక్తం చేశారు.

దగ్ధమవుతున్న పశువుల పాక

ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

డెంగీపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని చీడిగుమ్మల గ్రామంలో వైద్యఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో డెంగీ వ్యాధిపై బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు మాట్లాడుతూ, దోమలను పూర్తిగా నిర్మూలించినప్పుడే డెంగీ, చికెన్ గునియా, మలేరియా, ఫైలేరియా తదితర వ్యాధులను నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అప్పలనాయడు, వైద్యాధికారులు మధుసూధన్, ధనుంజై పాల్గొన్నారు.

'వాలంటీర్లను రెచ్చగొడుతున్న ప్రభుత్వం'

ప్రజాశక్తి-కొత్తకోట:వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన వాలంటరీ వ్యవస్థ పనితీరుపైనా, లోటుపాట్లపై స్పందించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్‌పై వైసిపి రెచ్చగొట్టే విధంగా వాలంటీర్లను వీధుల్లోకి తీసుకు వస్తుందని చోడవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ పివిఎస్ఎన్. రాజు తీవ్రంగా ఖండించారు. కొత్తకోట లో ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాజ్యాంగ బద్ధంగా ఎటువంటి నియంత్రణ లేని వాలంటరీ వ్యవస్థకు కుటుంబాల సమాచారాన్ని అందజేస్తే భవిష్యత్తులో ఎదురయ్యే దుష్పరిమాణాలుకు ఎవరు బాధ్యత వహిస్తారన్నారు. ఈ వాలంటరీ వ్యవస్థని తయారుచేసి కొన్ని లక్షల మంది యువకులను శాశ్వతంగా నిరుద్యోగులుగా మార్చి కేవలం వారికి రూ.ఐదు వేలు ఇస్తూ పార్టీ స్వప్రయోజనాలకు వాడుకుంటున్న వైసిపి దీనిపై సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేసారు.

గడ్డి విత్తనాల పంపిణీ

విత్తనాలు ఇస్తున్న సెక్రటరీ

ప్రజాశక్తి-చీడికాడ:మండలంలోని జైతవరం గ్రామంలో పాడి రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలను పంచాయతీ కార్యదర్శి పట్నాల గోపి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ, అధిక లవణాలతో కూడిన మిశ్రమాలు గడ్డి జాతిలో దాగి ఉన్నాయన్నారు. రైతు భరోసా కేంద్రంలో మొక్కజొన్న, కాకి జొన్న, అలసంద గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పాడిరైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి .గౌరీ శంకర్, పశు సంవర్ధక సహాయకులు మార్తా శ్రీనివాసరావు, ఉద్యానవన శాఖ సహాయకులు రమణ, వాలంటీర్లు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న అ సోసియేషన్ సభ్యులు

స్కేటింగ్ రింగ్ అభివృద్ధికి వినతి

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:స్థానిక ఏరియా ఆసుపత్రి ఎదురుగా ఉన్న స్కేటింగ్ రింగును అభివృద్ధి చేయాలని అర్జున్ స్కేటింగ్ అసోసియేషన్ సభ్యులు వెలగా నారాయణరావు, సభ్యులు కోరారు. అసోసియేషన్ సభ్యులు స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మికి వినపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, స్కేటింగ్ రింగు గోడలు మరమ్మత్తు చేపట్టాలన్నారు. గత సంవత్సరం వర్షానికి చుట్టూ ఉన్న ప్రహరీ గోడ శిథిలమైందని, దీంతో పశువులు, పందులు, శునకాలు స్కేటింగ్ రింగ్లోకి ప్రవేశిస్తున్నాయని తెలిపారు.విశ్రాంతి షెడ్డుల నిర్మాణానికి ఏర్పాటు చేసిన పునాదులపై షెడ్ నిర్మించాలని కోరారు.

ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు స్థల పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేట, బోయపాడు సముద్ర తీరంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుకు డిప్యూటీ కలెక్టర్ జ్ఞానవేణి, అధికారులు బుధవారం స్థల పరిశీలన చేశారు. స్థానిక మత్స్యకార నాయకులు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుకు గుర్తించిన స్థలాన్ని అధికారులకు చూపించారు. ఇప్పటికే అనేక మంది అధికారులు వచ్చి స్థల పరిశీలన చేసి వెళుతున్నారే తప్ప ఫిష్ లాండింగ్ సెంటర్ ఏర్పాటు చేయలేదని, దీంతో తాము ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా స్పందించి మత్స్యకారుల జీవన విధానాలను దృష్టిలో పెట్టుకొని ఫిష్ లాండింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం పెద్ద తీనార్ల పంచాయతీ శివారు దొండవాక తీరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంబేద్కర్ , ఫిష్ ఇన్చార్జి ఏడి ప్రసాద్, మెరైన్ బోర్డు ఏఈ గోపీనాథ్, మెరైన్ డిఈ వెంకట్రావు, రాజయ్యపేట మత్స్యకార నాయకులు పిక్కి సత్తియ్య, ఎరిపల్లి నాగేష్, పిక్కి గంగరాజు, కొండలరావు, పిక్కి నూకరాజు, కారే వెంకటేష్ బొంది నూకరాజు, పిక్కి రమణ, ఎంపీటీసీ సభ్యులు ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ జ్ఞానవేణి

ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న అధికారులు

విశాఖపట్నం పోర్టు, హెచ్‌పిసిఎల్ మధ్య ఎంఒయు

ప్రజాశక్తి-గ్రేటర్ విశాఖ బ్యూరో : విశాఖపట్నం పోర్టు అథారిటీ, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ మధ్య ఎంఒయు కుదిరింది. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు, హెచ్‌పిసిఎల్ రిటైల్ సిజిఎం సింగుపల్లి హరిప్రసాద్ ఈ ఒప్పంద పత్రాలపై పోర్టు కార్య నిర్వాహక కార్యాలయంలో బుధవారం సంతకాలు చేశారు.

ఒఎస్‌టిటిలో రెండు అదనపు బ్రెస్టింగ్ డాల్ఫిన్స్ నిర్మాణం కోసం ఒప్పందం జరిగింది. రూ.13.36 కోట్లు ఖర్చు చేయనున్నారు. మధ్యస్థ నౌకలను హ్యాండిల్ చేసేందుకు అనువుగా ఈ బెర్తు సామర్థ్యాన్ని 8.3 ఎంఎంటిపిఎ నుంచి 15 ఎంఎంటిపిఎ వరకు ఈ ఒప్పందంలో భాగంగా పెంచనున్నారు. పనులు అప్పగించినప్పటి నుంచి 18 నెలల కాలంలో ఇది అందుబాటులోకి రానుంది.

రైల్వే ఆసుపత్రిలో అధునాతన ఆపరేషన్ థియేటర్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నంలోని డివిజనల్ రైల్వే హాస్పిటల్ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్‌ను వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ అనుప్ సత్పతి బుధవారం ప్రారంభించారు. ఈ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ఏర్పాటు రైల్వే రోగులు, వ్యవస్థీకృత సంఘాలు, సిబ్బందికి సేవలు అందించనుంది. మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్‌లో మొత్తం మోకాలి మార్పిడి, వెన్నెముక శస్త్రచికిత్స కోసం ఒక ప్రధాన మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్, సాధారణ శస్త్రచికిత్స, ఇఎన్‌టి, గైనకాలజీ , ఇతర ప్రక్రియల కోసం సెమీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు ఉంటాయి. అదనంగా ఈ కాంప్లెక్స్‌లో కంటి శస్త్రచికిత్సల కోసం ప్రత్యేక థియేటర్‌ను నిర్మించారు. ఎండోస్కోపీల కోసం ఒక గది, శస్త్రచికిత్స చేయడానికి సెప్టిక్ ఆపరేషన్ థియేటర్ కూడా ఉన్నాయి.

మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ అనస్థీషియా పెండెంట్లు, సర్జరీ పెండెంట్లు, ఆపరేషన్ థియేటర్ లైట్లతో సహా అధిక-నాణ్యత పరికరాలతో అమర్చబడి ఉంటాయి. ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్‌సాహూ, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్‌కె.తిరువల్‌జోతి, డాక్టర్ కెపిఎస్ కాశీపతి, డాక్టర్ మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభిస్తున్న డిఆర్‌ఎం అనుప్‌సత్పతి

మీడియా ప్రతినిధులకు వర్క్ షాప్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : అమెరికన్ కాన్సులేట్ జనరల్, ఒడిశాకు చెందిన వ్యూస్ సంస్థ సంయుక్తంగా ఆంధ్ర యూనివర్సిటీ అమెరికన్ కార్నర్‌లో బుధవారం మీడియా రంగ ప్రతినిధులకు వాతావరణం మార్పులు వాటిని ప్రజలకు అందించే తీరుపై వర్క్ షాప్ నిర్వహించాయి. ఆంధ్ర యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఆచార్య స్టీఫెన్ సన్ వర్క్ షాప్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచంలో వాతావరణం మార్పులు సంభవిస్తున్నాయని వాటి పరిణామాలను ప్రజలకు అందించే బాధ్యతాయుతమైన పాత్రను మీడియా పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఆచార్య ఎస్ఆర్‌యు.భానుకుమార్ మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో మీడియా అందించే సమాచారం ఎంతో విలువైనదని చెప్పారు. ఏయూ ఎగ్జామినేషన్ డీన్ ఆచార్య డివిఆర్ మూర్తి మాట్లాడుతూ, వాతావరణం మార్పులు సంభవించినప్పుడు ముందుగా వాటిని మీడియా గుర్తిస్తుందని, తద్వారా ప్రజలకు ఏ విధంగా పరిరక్షించాలో తెలియజేసే సాధకులు మీడియా ప్రతినిధులు లేని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఉమామహేశ్వరరావు, విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారి సునంద, వ్యూస్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బీమారావు, అమెరికా కాన్సులేట్ జనరల్ మీడియా కో-ఆర్డినేటర్ విదుర, ఆచార్య చల్లా రామకృష్ణ, ఆచార్య వినయ్, విజయలక్ష్మి, డాక్టర్ అభిషేక్ పాల్గొన్నారు

పులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ రామారావు

ప్రజాశక్తి-చీడికాడ:చీడికాడ మండలం తురువోలు, చీడికాడ, మంచాల, కోణం తదితర గ్రామాల్లో పులి సంచరిస్తుందని, ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై రామారావు కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ, ఈ గ్రామాల్లో ఫారెస్ట్ కొండ ప్రాంతం వైపు ఎవరు వెళ్లరాదని, రాత్రిపూట వీలైనంత వరకు బయట ఒంటరిగా తిరగరాదని సూచించారు. రాత్రిపూట కల్లాల పొలాల్లో నిద్ర పోకూడదని, పిల్లలు వృద్ధులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. పులి సంచరించే జాడ తెలిస్తే వెంటనే అటవీ అధికారులకు, పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని ఆయన కోరారు.

విశాఖపట్నం-బనారస్ ప్రత్యేక రైలు సేవలు పొడిగింపు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ :

వారణాసి వెళ్ళే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈస్ట్ కోస్ట్ రైల్వే విశాఖపట్నం-బనారస్-విశాఖపట్నం వారాంతపు ప్రత్యేక రైళ్ల సేవలను పొడిగించాలని నిర్ణయించింది. 08588 విశాఖపట్నం-బనారస్ వీక్లీ స్పెషల్ రైలు ఈ నెల 19 నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు ప్రతి బుధవారమూ మధ్యాహ్నం 12:30 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 16:30 గంటలకు బనారస్ చేరుకుంటుంది. 08587 బనారస్ -విశాఖపట్నం వీక్లీ స్పెషల్ ఈ నెల 20 నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు ప్రతి గురువారమూ సాయంత్రం 18.00 గంటలకు బనారస్ నుంచి బయలుదేరి మరుసటి రోజు రాత్రి 20.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్ళు సింహాచలం, కొత్తవలస, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయగడ, మునిగూడ, కేసింగ, టిట్లాగఢ్, బలంగీర్, బర్గర్‌రోడ్, సంబల్‌పూర్, ఝర్సుగూడ, రూర్కెలా, హతియా, రాంచీ, మురి, బర్కకానా, లతేహార్, గర్వారోడ్, సగరోడ్, సజీ, భాబువా రోడ్, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, వారణాసి స్టేషన్‌ల మీదుగా ప్రయాణిస్తాయి.

స్థాయీ సంఘం ఎన్నికల బరిలో 20 మంది

ప్రజాశక్తి-విశాఖపట్నం : జివిఎంసి స్థాయీ సంఘం ఎన్నికలకు వైసిపి, టిడిపి తరుపున చెరో 10 చొప్పున నామినేషన్లు వేశారని, వాటిలో ఎటువంటి అభ్యంతరాలు లేకపోవడంతో వారందరినీ అర్హులుగా ప్రకటించినట్లు జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉందని, 19వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పరీక్షిస్తున్న వైద్యులు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని పెదబోదుగల్లం విద్యార్థులకు బుధవారం వైద్యపరీక్షలు నిర్వహిం చారు. అనారోగ్యంకు గురైన వెంటనే సంబంధిత ఫ్యామిలీ డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సి.హెచ్. సత్యనారాయణ, మెడికల్ సిబ్బంది ఎస్.కిరణ్ ప్రసాద్, త్రినాథరావు, సంధ్య, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఫల్గుణరావు, కుమారి, చిన్నారావు రమేష్ బాబు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం:మండలంలో గుర్రాజుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలోని విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించినట్లు ఏఎన్ ఎమ్ వి.నూకరత్నం తెలిపారు.ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో రక్తహీనత, ఇతర ఆరోగ్య సమస్యల గుర్తింపునకు ప్రతి నెలా పరీక్షలు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పుట్టా అప్పారావు, ఆశ కార్యకర్త అందిబోయిన దేవుడమ్మ పాల్గొన్నారు.

వర్షంతో ఉపశమనం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలో బుధవారం మధ్యాహ్నం వర్షం కురవడంతో ఉపశమనం లభించింది. గత వారం పది రోజుల నుండి ఎండ వేడిమికి తట్టుకోలేక జనం విలవిల్లాడారు. వర్షంతో వాతావరణం చల్లబడింది. ఇటీవల కురిసిన అడపా దడపా వర్షాలకు కొన్ని గ్రామాల్లో రైతులు ఆకుముడులు సిద్ధం చేసుకుని, వరి విత్తనాలు జల్లారు. బుధవారం కురిసిన వర్షం వరి నారు మడులకు ఊపిరినిచ్చిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇంకా మిగిలిన ప్రాంతాల్లో నారుమడులు వేసుకునేందుకు ఈ వర్షం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు తెలిపారు .

చినుకు పడితే జలమయం

కోటవురట్ల:మండల కేంద్రంలో చినుకు పడితే చాలు చిత్తడిగా మారతున్నా అధికారులు పట్టించుకోలేదు. మండల పరిషత్ కార్యాలయంలోకి నీళ్లు ప్రవేశిస్తున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ రహదారి గుండా పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, వ్యవసాయ పనులకు వివిధ కార్యాలయాలకు వెళ్ళే మార్గం కావడంతో ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలపై పంచాయతీ అధికారులను అడిగితే ఆర్అండ్‌బి పరిధిలో ఉందంటూ తప్పించుకుంటున్నారు.

కోటవురట్లలో జలమయమైన రోడ్డు

జగనన్న సురక్ష గ్రామసభ వెలవెల

ప్రజాశక్తి-కోటవురట్ల:రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కేంద్రాలు వెల వెలబోతూ దర్శనమిచ్చింది. బుధవారం మండలంలోని కొడవటిపూడి గ్రామంలో తహసిల్దార్ జానకమ్మ, బికే పల్లి గ్రామంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన బికేపల్లి సర్పంచ్ లింగన్న నాయుడు ఆదాయ, కుల ధ్రువపత్రాలు మినహా ఏ విధమైన సేవలు పరిపూర్ణంగా అందలేదన్నారు. బికేపల్లి గ్రామంలో అధికారులు, వాలంటీర్లు మినహా ప్రజలెవ్వరూ హాజరు కాకపోవడంతో సురక్ష గ్రామ సభ వెలవెల పోయింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్, బికే పల్లి ఎంపీటీసీ రాంబాబు పాల్గొన్నారు,

ఖాళీగా ఉన్న కుర్చీలు